RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 24 మార్చ్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:247

## మూసీ ప్రాజెక్టు కోసం ప్రజలెవరినీ నిరాశ్రయులను చేయ

హైదరాబాద్ మూసీ ప్రక్షాళన కోసం చేపట్టే ప్రాజెక్టులో పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలెవరినీ నిరాశ్రయులను చేయమని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.తెలంగాణ సీఎం మాట్లాడుతూ ఏ ఒక్కరికీ నష్టం జరక్కుండా వారందరికీ మరింత మెరుగైన వసతులతో ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు సహాయాన్ని అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.మూసీ ప్రక్షాళనకు సంబంధించిన ప్రణాళికలను క్షుణ్ణంగా చదివి, ప్రజలకు ఉపయోగపడే సలహాలు, సూచనలు చేస్తే ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని చెప్పారు.హైదరాబాద్ నగర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలు,1 లక్షకు పైగా చ.కి.మీ మేర విస్తరించిన రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభముందు సమగ్రంగా వివరించారు.దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాల్లో తలెత్తుతున్న విషమ పరిస్థితులను గమనంలోకి తీసుకుని చరిత్రాత్మక హైదరాబాద్ నగరానికి పూర్వవైభవం తీసుకురావడానికి, అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఉంది.నల్గొండ ప్రజల జీవన స్థితిగతులు, వారి ఆవేదనా భరితమైన జీవిత సత్యాల గురించి ఆలోచన చేసే వారెవరూ ఈ ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన చేయరు. కావాలనుకుంటే మూసీ ప్రక్షాళన అంశంపై సలహాలు, సూచనలు తీసుకోవడానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిస్తాం.ఏ రాష్ట్ర ప్రగతి అయినా ఆ రాష్ట్ర నగరాలు, పెట్టుబడులు, ప్రజల జీవన స్థితిగతులపై ఆధారపడి ఉంటాయి. 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో ఎప్పుడు చర్చ జరిగినా ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల గురించి ఎక్కువగా చర్చిస్తారు. హైదరాబాద్ అనగానే ప్రధానంగా ఫార్మా రంగంతో పాటు లివబుల్ సిటీగా గుర్తుచేసుకుంటారు.ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై నగరాల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఫైనాన్షియల్ క్యాపిటల్‌గా ఉన్న ముంబై వర్షాలొస్తే నివసించలేని పరిస్థితి. దేశ రాజధాని ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం, బెంగళూరులో ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా విపరీతమైన ట్రాఫిక్ జామ్‌లు. భారీ వర్షాలొస్తే చెన్నైలో పడవలపై ప్రయాణించాల్సిన పరిస్థితి.ఆ మహానగరాల్లో ఎదురవుతున్న అనుభవాలను చూసిన తర్వాత అత్యంత ప్రశాంత వాతావరణంలో, ఒకప్పుడు లేక్ అండ్ రాక్ సిటీగా విలసిల్లిన చారిత్రాత్మక హైదరాబాద్ ఇప్పుడు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాం. ఆ సమస్యలు భూ భౌగోళిక పరిస్థితుల కారణంగా తలెత్తినవి కాదు. మానవ తప్పిదాల కారణంగా తలెత్తిన సమస్యలు.కులీకుతుబ్ షాహీల కాలంలో గుల్జార్ హౌజ్, ఫలక్‌నుమా, తారామతి భారాదరి, ఉస్మానియా హాస్పిటల్, హైకోర్టు, ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీల నుంచి మొదలు పెడితే ఈరోజు సమావేశాలు నిర్వహించుకుంటున్న శాసనమండలి హాలు..ఇలా ఎంతో చరిత్ర కలిగిన అద్భుతమైన నగరం ఇప్పుడు కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందుల వంటి ఎన్నో సమస్యలతో సతమతమవుతోంది.అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ మూడు ప్రాంతాలుగా విభజించి సమగ్రమైన ప్రణాళికలతో ఒక కార్యాచరణతో ముందుకు వెళుతున్నాం. 1.34 కోట్ల జనాభా కలిగిన ఔటర్ రింగ్



రోడ్డు ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి కాలుష్య కారక రెడ్, ఆరెంజ్ జోన్‌లో ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని నిర్ణయించాం.తద్వారా ఈ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. ఈ క్రమంలోనే హిల్ట్ పాలసీ తీసుకొచ్చాం.

కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలి వైపునకు తరలించి, ఇక్కడి పారిశ్రామిక జోన్‌లో ఉన్న భూములను మల్టీయూజ్ జోన్‌లోకి మార్చుతున్నామే, తప్ప యాజమాన్యపు హక్కులు మారవు. మల్టీయూజ్ జోన్‌లోకి మార్చడం వల్ల మధ్య తరగతి నివాస ప్రాంతాలుగా మారుతాయి.పరిశ్రమలను తరలించడం ద్వారా నగరం కాలుష్య రహిత ప్రాంతంగా ఉంటుందన్నది మొట్టమొదటి ప్రణాళిక. 20 టీఎంసీ గోదావరి నీటని తరలించి అందులో 17 టీఎంసీ జంటనగరాల తాగునీటి కోసం, మిగిలిన నీటిని మూసీలో నిరంతరం నీరు ప్రవహించేలా వినియోగిస్తాం.రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి కోసం సమగ్రమైన ఒక రోడ్ మ్యాప్‌ను తయారు చేసుకున్నాం. మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును ఆపాలని కాకుండా ముందుకు తీసుకెళ్లడానికి సలహాలివ్వండి. మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వారిని ఎవరినీ నిరాశ్రయులను చేయం.

వారికి మరిన్ని మెరుగైన వసతులతో పునరావాసం కల్పిస్తాం. ఏ ఒక్కరికి నష్టం చేయం అని ముఖ్యమంత్రి స్పష్టంగా వివరించారు.

## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిలో భారీ స్కాం.. అసెంబ్లీ లో హరీశ్‌రావు



హైదరాబాద్ మార్చ్ 23;కాకినాడ పోర్టులో ముక్కిపోతున్న 7500 మెట్రిక్ టన్నుల బియ్యం.. ఎంత నష్టం వచ్చిందో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేసారు. ఆర్టీసీకి కొత్త పీఆర్‌సీ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ సిబ్బందిని ఎప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారో చెప్పాలన్నారు.సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. కొత్త బస్సులను తెప్పించాలని కోరితే బస్సులు లేవని అంటున్నారని పేర్కొన్నారు. కొత్తవి లేకుంటే ఉన్న పాత బస్సులనే పునరుద్ధరిస్తారా చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సభను తప్పుదోవ పట్టించారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిలో స్కాం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతి చేయడానికి పెట్టుకున్న అడ్వైజర్ ఘరానా మోసగాడు అని విమర్శించారు. ఈడీ, సీబీఐ కేసులో నమోదైన వ్యక్తిని అడ్వైజర్‌గా పెట్టుకున్నది నిజామా కాదా అని ప్రశ్నించారు. ఈ అడ్వైజర్ ఇచ్చిన సలహా వల్ల రాష్ట్రానికి నష్టం జరిగింది నిజం కాదా అని నిలదీశారు. పది లక్షల మెట్రిక్ టన్నులు ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తాం అని ఎంవోయూ చేసుకున్నాం అని, ఇదేదో పెద్ద ఇంటర్నేషనల్ అగ్రిమెంట్ అని, మా విజయం అని గొప్పలు చెప్పుకున్నారు.. ఇప్పుడు ఇదే పెద్ద స్కాంగా మారిందని అన్నారు.లక్ష మెట్రిక్ టన్నులు పిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తామని ఎంఓయూ చేసుకున్నారని తెలిపారు. నాఫెడ్ అనే సంస్థ కాకినాడ పోర్టుకు బియ్యం రాగానే డబ్బులు చెల్లిస్తామని అంటే.. ఆ సంస్థకు కాకుండా ప్రైవేటు సంస్థకు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 27,500 మెట్రిక్ టన్నుల వద్దనే ఎందుకు ఆగిపోయారని ప్రశ్నించారు. మరో 7500 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో ముక్కిపోతున్నాయని తెలిపారు. 7500 మెట్రిక్ టన్నులు ఏడాదిగా పోర్టులో ఉంటే గోదాం, హ్యాండ్లింగ్ చార్జీల భారం పడవా అని ప్రశ్నించారు. ఆ 7500 మెట్రిక్ టన్నుల బియ్యం ముక్కిపోయాయా? పురుగులు పడ్డాయా అని అడిగారు. వాటాలు తేలకపోవడమే ఎగుమతి ఆగిపోవడానికి కారణం కాదా అని ప్రశ్నించారు. ఆర్టీసీకి కొత్త పీఆర్‌సీ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ సిబ్బందిని ఎప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారో చెప్పాలన్నారు.సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. కొత్త బస్సులను తెప్పించాలని కోరితే బస్సులు లేవని అంటున్నారని పేర్కొన్నారు. కొత్తవి లేకుంటే ఉన్న పాత బస్సులనే పునరుద్ధరిస్తారా చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తీరుతో పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నది వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. నిజాయితీ ఉంటే హౌస్ కమిటీ వేయండి.. నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నాని స్పష్టం చేశారు. కాకినాడ పోర్టులో ముక్కిపోయిన బియ్యంతో ఎంతమేరకు నష్టం వాటిల్లిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అడ్వాన్స్ డబ్బులు ఇస్తామని కేంద్ర సంస్థ కోరితే ఇవ్వకుండా ఓ ప్రైవేటు సంస్థకు ఏవిధంగా ఇస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో హౌస్ కమిటీ వేయాలని కోరారు. యాసంగికి బోనస్ ఎప్పుడు చెల్లిస్తారో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం లేదని హరీశ్‌రావు విమర్శించారు.

### భారతీయులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం: మోదీ



న్యూఢిల్లీ, భారతీయులకు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం మోదీ.లోక్‌సభలో ప్రధాని మోదీ పశ్చిమాసియా యుద్ధంపై ఆందోళన వ్యక్తం చేశారు. మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం ప్రపంచంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, భారత్‌కు అనేక సవాళ్లను తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. యుద్ధంలో చిక్కుకున్న భారతీయులను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అనేక దేశాధినేతలతో మాట్లాడామని తెలిపారు. ఇప్పటివరకు 3.75 లక్షల మందిని సురక్షితంగా భారత్‌కు తరలించామని, వీరిలో ఇరాన్ నుంచి 1000 మంది ఉన్నారని మోదీ పేర్కొన్నారు.

### రేషన్ కార్డులు ఉన్నవారందరికీ రూ.5 లక్షల జీవిత బీమా!


హైదరాబాద్‌తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్నవారందరికీ రూ.5 లక్షల జీవిత బీమా. తెలంగాణ ప్రభుత్వం మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పేరుతో రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి జీవిత బీమాను అందించనుంది. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి ఈ పథకంపై బడ్జెట్ ప్రసంగంలో ప్రకటన చేయగా..జూన్ 2 న పథకాన్ని ప్రారంభించ సున్నట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ కింద రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల జీవిత బీమా వర్తింపచేస్తారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్ర పౌరులందరికీ పథకం వర్తించనున్నట్లు సమాచారం.

## ఇరాన్ యుద్ధంపై ట్రంప్ కీలక ప్రకటన.. ఉద్రిక్తతలకు తెరపడినట్లేనా..!



న్యూ డిల్లీ మార్చ్ 23 ;;పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో చర్చలు మంచి వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపిన ట్రంప్ తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సోమవారం ట్రుత్ సోషల్ పోస్ట్‌లో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు నిలిపి వేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో మూడు వారాలకు పైగా ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడే అవకాశముంది.హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచేందుకు ఇరాన్‌కు 48 గంటల సమయం ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్ యుద్ధంపై కీలక ప్రకటన చేశారు. మూడు వారాకులపైగా ఇరాన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొన్న ట్రంప్.. తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్టు తెలిపారు. 'అమెరికా, ఇరాన్ మధ్య గత రెండు రోజులుగా మంచి వాతావరణంలో చర్చలు జరుగుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నా. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాల రక్షణ గురించీ చర్చలు జరుగుతున్నాయి. ఈ వారం మొత్తం ఇరుదేశాల మధ్య పలు అంశాల మీద లోతైన చర్చలు జరగనున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య చర్చలు ఫలప్రదంగా సాగుతున్నందున.. ఇరాన్ పవర్ ప్లాంట్లు, ఇంధన వనరులపై ఐదు రోజుల పాటు ఎలాంటి సైనికి దాడులకు పాల్పడవద్దని మా యుద్ధ విభాగానికి ఆదేశాలిచ్చాను. ఈ విషయంపై ఆసక్తి చూపిస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు' అని ట్రంప్ పేర్కొన్నారు.

## విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రేవంత్ రెడ్డి 1 కోటి రూపాయల చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేశారు



విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రేవంత్ రెడ్డి 1 కోటి రూపాయల చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, ఇతర మంత్రుల సమక్షంలో బాధితులకు చెక్కులు అందించారు.

మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఓర్సు సురేష్, ముఖ్తార్ బేగ్ కుటుంబ సభ్యులకు 1 కోటి రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షలకు పెంచాం. సీపెక్ సర్వే ప్రకారం తేలిన కుటుంబాలన్నింటికీ 5 లక్షల రూపాయల బీమా వర్తిస్తుంది. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడకూడదని కుటుంబ బీమా తీసుకొచ్చాం. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యాన్ని నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జూపల్లి కృష్ణారావు , తుమ్మల నాగేశ్వరరావు , ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వివేక్ వెంకటస్వామి , మహమ్మద్ అజహరుద్దీన్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ మార్చ్ 23 పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ఇవాళ ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, శ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్దంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు.సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. గత దశాబ్ధం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. ఇది ఆయల్ కంపెనీల వద్ద ఉన్న రిజర్వ్‌లకు సంబంధం లేనిదని ఆయన అన్నారు. గడిచిన 11 ఏళ్ల కాలంలో రిఫైనరీ కేపాసిటీ కూడా పెంచుకున్నామని ప్రధాని తెలిపారు. వ్యవసాయంపై కూడా పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడుతుందని, కానీ ప్రభుత్వం మాత్రం కావాల్సినంత ఫెర్టిలైజర్‌ను సమకూర్చుతోందన్నారు.రైతులపై కోవిడ్ లాంటి పరిస్థితులు ప్రభావం పడకుండా చూస్తున్నామన్నారు. రైతులను ఆదుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన తర్వాత ఇప్పటి వరకు 3.75 లక్షల మంది భారతీయులు తిరిగి వచ్చినట్లు చెప్పారు. కేవలం ఇరాన్ నుంచి 1000 మంది భారతీయులు సురక్షితంగా వచ్చినట్లు వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారు. పశ్చిమాసియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అనుసరిస్తున్నట్లు చెప్పారు.యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ప్రతి ఒక్కరికీ అది ప్రభావం చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల .. గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువ దిగుమతి చేసుకుంటోందని ప్రధాని తెలిపారు.

ప్రజాబలం

24 మార్చ్ 2026 మంగళవారం

# రికార్డుల రారాజు

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మన దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డును క్రియేట్ చేశారు. నేడు మార్చి 22, ఆదివారం రోజున ఈ అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. తాజాగా మోదీ.. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును అధిగమించారు. పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట 8,930 రోజుల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన రికార్డు ఉండేది. తాజాగా మోదీ దానిని అధిగమించారు.గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకున్నారు. దీంతో పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలైంది. ప్రధాన మంత్రి కాకముందు మోదీ.. దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించి రికార్డు క్రియేట్ చేశారు. వరుసగా నాలుగు సార్లు ఆయన ముఖ్యమంత్రిగా సేవలందించారు.2001 అక్టోబరు 7 నుంచి 2002 డిసెంబరు 22 వరకు, 2002 డిసెంబరు 22 నుంచి 2007 డిసెంబరు 22 వరకు, 2007 డిసెంబరు 23 నుంచి 2012 డిసెంబరు 20 వరకు

2012 డిసెంబరు 20 నుంచి 2014 మే 22 వరకు నాలుగు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ బాధ్యతలు నిర్వహించారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన తొలి ప్రధానమంత్రిగానూ మోదీ నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన ఘన విజయాల్లో మోదీ పాత్రే కీలకం. స్వాతంత్ర్యానంతరం జన్మించి, దీర్ఘకాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర తొలి నేతగా మోదీ నయా రికార్డు క్రియేట్ చేశారు. అలాగే కేంద్రంలో రెండు సార్లు పదవీ కాలాన్ని పూర్తి చేసుకుని, మూడోసారి అధికారం చేపట్టిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా రికార్డు నెలకొల్పారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న రెండో నేతగా కూడా మోదీ నిలిచారు. మోడీనాయకత్వంలో మోదీ 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు విజయం సాధించారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించిన తొలి ప్రధాని కూడా ఆయనే కావడం ప్రత్యేకత. ప్రజల విశ్వాసం, బలమైన నాయకత్వం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు.తన హయాంలో దేశవ్యాప్తంగా పలు కీలక పథకాలు అమలు చేశారు. 'నారీశక్తి', 'యువశక్తి', రైతుల సంక్షేమం, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా వంటి కార్యక్రమాలు దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశాయి. గత దశాబ్దంలో కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రభుత్వం పేర్కొంటోంది.తన తల్లి ఇచ్చిన విలువలు తన రాజకీయ జీవితానికి మార్గదర్శకమయ్యాయని మోదీ తరచూ పేర్కొంటారు. పేదల కోసం పని చేయడం, అవినీతి దూరంగా ఉంచుకోవడం వంటి సూత్రాలు ఆయన పాలనలో ప్రతిఫలిస్తున్నాయని అంటున్నారు. ప్రజాసేవను అత్యున్నత కర్తవ్యంగా భావిస్తున్నానని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు.మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని సంపాదించింది. అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ట పెరిగింది. విదేశీ పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో పురోగతి దేశాన్ని "వికసిత భారత్" లక్ష్యానికి దగ్గర చేస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.ఇక "వికసిత్ భారత్" లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మోదీ స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి సాధించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశ ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.ప్రభుత్వాధినేత హోదాలో 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 2025 అక్టోబరులో దేశ ప్రజలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు చెప్పారు. 2001లో గుజరాత్ సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, దేశ వికాసం కోసమే తాను పనిచేశానని ఆయన తెలిపారు. భీకర భూకంపం నుంచి గుజరాత్ రాష్ట్రం కొద్దికొద్దిగా కోలుకుంటున్న తరుణంలో తాను తొలిసారి గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశానని, అది చాలాపెద్ద పరీక్షా కాలమని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ సమయానికి గుజరాత్‌ను రాజకీయ అస్థిరత, సూపర్ సైక్లోన్ విపత్తు, దారుణమైన కరువులు కుదిపేశాయని చెప్పారు. ఈ సవాళ్లను చూసి, ఎలాగైనా గుజరాత్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని తాను లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన తెలిపారు. కొత్త ఆశ, కొత్త శక్తితో సీఎంగా తొలి టర్మ్‌లో పనిచేశానని మోదీ పేర్కొన్నారు.పేదల కోసమే పనిచేయమని, ఎన్నడూ లంచం తీసుకోవద్దని తల్లి ఇచ్చిన సలహాలే తన ప్రజా జీవితానికి మార్గదర్శనాన్ని అందించాయని ప్రధాని మోదీ గతేడాది అక్టోబరులో తెలిపారు. తన పాలన వల్ల కరువు ప్రభావిత, ఆర్థిక బలహీన గుజరాత్ రాష్ట్రం సుపరిపాలనకు పవర్ హౌజ్‌గా మారిపోయిందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం పాలనాపరమైన, విశ్వాసపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ 2013లో తనను ప్రధానమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించిందని మోదీ తెలిపారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో భారత ప్రజలంతా కలిసి తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. గత 11 ఏళ్ల పాలనలో 25 కోట్ల మందికిపైగా దేశ ప్రజలను పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చానని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ప్రధానమైన ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందన్నారు. నారీ శక్తి, యువ శక్తి, రైతుల సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మోదీ పేర్కొన్నారు. దేశ రాజ్యాంగ విలువలకు బలమిచ్చే వికసిత భారత్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీరామనవమి శోభాయాత్రను వైభవంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : కమిషనర్, సిపి








**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, 23 మార్చి 2026:హైదరాబాద్ నగరంలో శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధమయ్యాయి. సీతారాం బాగ్ లోని ద్రౌపది గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అధికారుల సమన్వయ సమావేశంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్‌తో కలిసి నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు పాల్గొన్నారు.

శోభాయాత్ర ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలు, బందోబస్తుపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ ,సీపీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో జరుపుకోవాలని కోరారు. భద్రత కోసం సుమారు 3 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అడుగడుగునా సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా క్రైమ్ టీమ్స్, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతాయని తెలిపారు. గతేడాది వాహనాల బ్రేక్‌డౌన్ వల్ల యాత్ర నెమ్మదించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి అలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

శోభాయాత్రను మధ్యాహ్నం 1 గంట కల్లా ప్రారంభించాలని, ఇరుకైన మార్గాల్లో పెద్ద వాహనాల వల్ల ఇబ్బంది తలెత్తకుండా ముందస్తుగా ట్రయల్ రన్ నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. శబ్ద కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, డీజేలకు బదులుగా సాధారణ సౌండ్ సిస్టమ్ వాడాలని, ఇతర వర్గాల మనోభావాలు దెబ్బతినకుండా పాటలు, ప్రసంగాలు ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు డ్రోన్లు వాడాలనుకుంటే పోలీసుల అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ప్రజలు, ఉత్సవ సమితి సభ్యులు పోలీసులకు సహకరించి శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటును ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. శోభాయాత్రలో పాల్గొనే వాహనాల ఎత్తు విషయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వాహకులు భగవంతరావు, శ్రీ గోవింద్ రాఠి, ఆనంద్ సింగ్, కృష్ణ, శ్రీమతి శశికల (మాజీ కార్పొరేటర్), లాల్ సింగ్ (మాజీ కార్పొరేటర్) అందరూ శోభాయాత్ర సందర్భంలో ఎదురయ్యే సమస్యలను ప్రస్తావించగా.. దీనిపై కమిషనర్ , సీపీ స్పందిస్తూ అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం శోభాయాత్ర వెళ్లే రూట్‌ను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, సీపీ లు పరిశీలించారు.

సమావేశంలో అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, జాయింట్ సీపీలు జోయల్ డేవిస్, ఐపీఎస్, శ్రీమతి ఎన్. శ్వేత, ఐపీఎస్, జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన బీఆర్ఎస్ నోటీసు



హైదరాబాద్ మార్చ్ 23 : ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు.కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, మల్లారెడ్డి, కేపీ వివేకానందా, సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మానిక్‌రావు, దాసోజ్ శ్రవణ్‌కుమార్ , శంభీపూర్ రాజు, మాదవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.

## మాగంటి గోపినాథ్ కుటుంబంలో మరో విషాదం:

హైదరాబాద్లోని నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ (OFF)పై నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ఆయన పెద్ద కుమార్తె అక్షర పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. రెండో కుమార్తె దిశర స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం బాధితులకు గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.



# బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం



హైదరాబాద్ మార్చ్ 23 బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికనున రాష్ట్ర నాయకత్వం నిర్ణయించడం మానేయాలని సూచించారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అభ్యర్థులను తామే బరిలోకి దించుతామని స్పష్టం చేశారు.రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేను ఇప్పటికే సర్వేలు చేశాం.. మా అభ్యర్థులను మేమే నిర్ణయిస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం వేసిన అబ్జర్వర్ల జాబితా విషయంలో తనకు ఇప్పటికీ సమాచారం ఇవ్వలేదని తెలిపారు. పార్టీ నిర్ణయాల్లో నాకు కనీసం సమాచారం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీనియర్ నేతగా తనకు ఒక గుర్తింపు ఉందని.. బీజేపీ దాన్ని కాపాడుకోవాలని ఈటల రాజేందర్ సూచించారు. సోషల్ మీడియాలో నాపై వస్తున్న నెగెటివ్ కామెంట్స్ వెనకాల బీజేపీ పార్టీ నేతలే ఉన్నారని తెలిపారు. సొంత పార్టీ నేతలే నాపై నెగెటివ్ క్యాంపెయిన్ చేయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుల ముందే ఈటల రాజేందర్ ఇలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

# బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ జిల్లా మార్చి 23**:బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు " అసెంబ్లీ ముట్టడి" నాచారం డివిజన్ నుంచి చాలామంది బీజేపీ నేతలు తరలి వెళ్లారు. అందులో నాచారం కు సంబంధించి బీజేపీ రాష్ట్ర " అధికార ప్రతినిధి " తాడూరి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్ రెడ్డి , కార్యదర్శి నవీన్ రెడ్డి , కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ , మరియు చాలా మంది బిజెపి నాయకులు, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అక్కడ అరెస్ట్ కావడం జరిగినది .తర్వాత గోషామహల్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది.

## పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23 :** పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా పశుసంవర్ధక,పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనాన్ని జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,మార్చి 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పాడి పశువులు, మేకలు,గొర్రెలు,పౌల్ట్రీ ఫారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశు




వులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ నూతన ఎన్నికలు అధ్యక్షుడిగా గూడూరి గోవింద రావు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ నందు ఎన్నికలు నిర్వహించడం జరిగింది.అధ్యక్ష పదవికి గూడూగి గోవిందరావు,వొజ్జల రజనీకాంత్ పోటీ పడగా గూడూరి గోవిందరావు జయం సాధించాడు.ఇ సీ నెంబర్ కు నలుగురు పోటీ పడగా చెల్లా గణేష్,ఎం ఏ షారుఖ్ రుమన్, ఎండీ రహమ తుల్లా,రెడ్డి మల్ల ప్రకాష్,పోటీ పడగా చెల్లా గణేష్,ఎం ఏ షారుఖ్ రుమన్, ఎండీ రహమ తుల్లా ముగ్గురు విజయం సాధించారు.ఉపాధ్యక్షురాలు గా జి పద్మ,ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సత్యం,సంయుక్త కార్యదర్శి గా మేదరి పాల్వాన్,క్రీడలఉసంస్కృతిక కార్యదర్శి గా బానోత్ సంతోష్,కోశాధికారి గా నాలుగు రవీందర్,ఇ సీ నెంబర్ గా జీ వనీత,ఎన్నికల ఆఫీసర్స్ గా గడిగొప్పుల కిరణ్, సహాయక ఎన్నికల ఆఫీసర్స్ రెంక సురేందర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి:

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్లను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతులు లభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. చివరిదశ పనులు మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేపట్టాలని అన్నారు. వారం వారిగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గృహ ప్రవేశాలు పూర్తి చేసిన ఇండ్ల వివరాలు, ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అధికారుల ద్వారా సమీక్షించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితిపై

### మంత్రి జూపల్లి సమీక్ష



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 23 : బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థుల నిరసనలు, తదనంతరం సెలవులు ప్రకటించడం, తదితర అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్‌లో ప్రస్తుత స్థితిగతులను, విద్యార్థుల ఆందోళనల వెనుక ఉన్న కారణాలను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు.

క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా, ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీ గోవర్ధన్ మంత్రికి తెలిపారు. విద్యార్థుల ప్రధాన డిమాండ్లు, సెలవుల ప్రకటనకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, కేవలం ఆవేశంతో ఆందోళనలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్యాంపస్‌లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ట్రిపుల్ ఐటిని సందర్శించి, విద్యార్థులతో చర్చిస్తానని ఈ సందర్భంగా మంత్రి

## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, "నీటి ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ తీసుకున్న ప్రతి వ్యక్తి:



నేడు నీటిని సంరక్షించేందుకు, పొదుపుగా వినియోగించేందుకు తాము అంకితం చేస్తారని

నీటిని వృథా చేయకుండా ఒక్క బొట్టు కూడా వృథా చేయకుండా చూసేందుకు

తన కుటుంబ సభ్యులు కూడా నీటిని వృథా చేయకుండా చూసేలా చేస్తారని



నీటిని అత్యంత విలువైన వనరుగా భావిస్తూ, తెలివిగా వినియోగిస్తారని

ప్రాంతీయ ,జాతీయ స్థాయిలో ప్రపంచ నీటి దినోత్సవం ను పురస్కరించుకొని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నీటిని పరిరక్షించడం ఎంత ముఖ్యమో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరిని నీటి వినియోగంలో జాగ్రత్త పాటించాలని, భూమి , భవిష్యత్తు తరాల కోసం నీటిని రక్షించుకోవడం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమం లో చాజాదీ మధుమోహన్, సీఈఓ చందర్, RDO వీణ, భూగర్భ జల శాఖ అధికారి సతీష్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండో ఎడిషన్ సీఎం కప్‌లో ఆదిలాబాద్ జిల్లా ఘనత

**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రెండో ఎడిషన్ సీఎం కప్ క్రీడా పోటీలలో ఆదిలాబాద్ జిల్లా అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రీడాకారులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పారామీటర్ల ఆధారంగా నిర్వహించిన ఈ పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా అత్యధికంగా 82 పాయింట్లు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 50 మంది క్రీడాకారులు రేపు హైదరాబాద్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొననున్నారని, జిల్లా సాధించిన ఈ ఘనతపై జిల్లా ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## షహీద్ భగత్ సింగ్ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి!

### మంచిర్యాల లో భగత్ సింగ్ సంస్మరణ సభ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23 :** భరతమాత దాస్య విముక్తి కోసం పోరాడి ఉరికంబాన్ని ముద్దాడిన షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలు సమస్యల సాధన కోసం ఉద్యమించాలని వివిధ సంఘాల నేతలు పిలుపునిచ్చారు.షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 95 వ అమరత్వ దినం సందర్భంగా సోమవారం రోజున మంచిర్యాలలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు.కుల మత సంకుచిత ధోరణులను అధిగమించిన నాటి వీరులు స్వాతంత్ర్య పోరాటంలో ఐక్యంగా పాల్గొన్నారని వారు తెలిపారు. నేటి కాలంలో ప్రజలు మత సామరస్యతను,జాతి సమైక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. "సామ్రాజ్యవాద్ ముర్దాబాద్" అంటూ నేటికీ వందేళ్ల క్రితమే షహీద్ భగత్ సింగ్ నినదించాడని వారు తెలిపారు. ఆయా స్వతంత్ర దేశాలలోకి చొరబడి దేశాధినేతలను రాక్షసంగా హతమార్చే జులుంను ప్రదర్శిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే వారికి భగత్ సింగ్ స్ఫూర్తిగా నిలిచాడని వారు పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజలకు ఆకలి, పీడనల నుండి విముక్తి లభించడమే నిజమైన స్వాతంత్ర్యమని షహీద్ భగత్ సింగ్ పేర్కొన్నాడని వారు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలపై పోరాడే వారికి తరగని స్ఫూర్తి ప్రదాతగా షహీద్ భగత్ సింగ్ నిలిచి ఉంటాడని తెలిపారు. భగత్ సింగ్ పుట్టిన గడ్డపై ఆయన ఆశయాలకు మరణం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షహీద్ భగత్ సింగ్ స్మారక సమితి కన్వీనర్ అలుగూరి కైలాసం, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం,బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు సంకె రవి,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, బీమా ఉద్యోగుల సంఘం నాయకులు మోతే రామదాసు,ఏ తిరుపతిరెడ్డి, క్యాతం రవి, నేదునూరు కిరణ్,తూముల మల్లేష్,అన్నం రమేష్ కట్టా ప్రకాష్,కుక్కుడపు బాపు,గుమాస ప్రకాష్,వేముల అశోక్,తోట గౌరయ్య, ప్రేమ్ కుమార్,రవూఫ్ మిడివెల్లి రాజ్ కుమార్ పాల్గొన్నారు

## ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం

### ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. భట్టి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచింది. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 61సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడింది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయి. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.

# చంద్రబాబును బుక్ చేసిన చిరంజీవి

విజయవాడ, మార్చి 23, తెలంగాణలో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో మెగాస్టార్ చిరంజీవిచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన నోటి నుంచి వచ్చిన కొన్ని మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయి. అనవసరంగా ఆయన ఆ వ్యాఖ్యలు చేశారా? అని అనిపించేలా ఉన్నాయి. ఆయనకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు ఇచ్చారు. అయితే చిరంజీవి నందమూరి తారక రామారావు గురించి ఒక్క ప్రస్తావన కూడా చేయలేదు. ఆయన పేరుతో అవార్డు తీసుకున్నందుకు ఒకటి రెండు మాటలు అయినా చెప్పి ఉండాల్సింది. కానీ ఎందుకో చిరంజీవి ఎన్టీఆర్ ప్రస్తావన తీసుకురాలేదు. సహజంగానే ఏదైనా అవార్డులు ఎవరి పేరు మీద అయినా తీసుకుంటే వారి గురించి ప్రస్తావించడం అనేది ముఖ్యం. కానీ ఎందుకో చిరంజీవి ఆ విషయంలో పొరపాటు చేసినట్టు కనిపించారు. అయితే వెంటనే దానిని సరిదిద్దుకున్నారు. ఎన్టీఆర్ అవార్డు తీసుకోవడం పై ట్వీట్ చేశారు. ఆయన పేరుతో అవార్డు తీసుకోవడం పై ఆనందం వ్యక్తం చేశారు.అయితే అదే వేదికపై పక్క రాష్ట్రం అని ఏపీని ఉద్దేశించి చిరంజీవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆంధ్రప్రదేశ్ను పక్క రాష్ట్రం తో పోల్చడం ఏమిటని విమర్శలు వచ్చాయి. తెలంగాణ వేదికగా ఏపీ పక్క రాష్ట్రం కావచ్చు కానీ.. సాటి తెలుగు రాష్ట్రం. అందున సినిమా రంగానికి చెందిన వ్యక్తిగా ఆ మాట అనకూడదు. మరోవైపు కళారంగాన్ని ఆదరించడం, సినీ పరిశ్రమను ప్రోత్సహించడంలో పక్క రాష్ట్రం వెనుకంజలో ఉందని చిరంజీవి వ్యాఖ్యానించారు. అంటే నంది అవార్డులను ఇవ్వాలన్నది చిరంజీవి అభిమతం గా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కన ఉండగానే ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చారు చిరంజీవి. నంది అవార్డులను పునరుద్ధరించే విషయంలో చంద్రబాబు ఒక ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చంద్రబాబు నంది అవార్డులను నిలిపివేశారన్న అభిప్రాయం వచ్చేలా చిరంజీవి వ్యాఖ్యలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ అభిప్రాయం తీసుకుంటూ వస్తుందనలో సందేహం లేదు. అందులోనూ సినీ పరిశ్రమకు సంబంధించిన పూర్తి వ్యవహారాలన్నీ పవన్ కళ్యాణ్ చూస్తారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేనకు చెందిన కందుల దుర్గేష్ ఉన్నారు. ఆ ఇద్దరికీ చెబితే ఇట్టే పని జరిగిపోతుంది. కానీ చిరంజీవి మాత్రం చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం విమర్శలకు తావిస్తోంది. అనవసరంగా చంద్రబాబును ఇందులో ఇన్వాల్వ్ చేయడం ఏమిటనేది ఒక ప్రశ్న. ఏపీలో నంది అవార్డులను నిలిపివేసింది జగన్మోహన్ రెడ్డి. వాస్తవానికి తెలుగుదేశం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత నంది అవార్డులను ఇచ్చింది. అయితే 2017లో మొత్తం నాలుగు సంవత్సరాలకు సంబంధించి అవార్డులను ప్రదానం చేశారు. కానీ ఆ సమయంలో సొంతవారికి అవార్డులు ఇచ్చుకున్నారు అన్న విమర్శలు వచ్చాయి. ఇదే సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు విమర్శలు చేశారు.. అటు తరువాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నంది అవార్డులను పూర్తిగా ఇవ్వలేదు. కానీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు కనీసం నోరు తెరవలేదు. పోనీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఎవరు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదు. అటువంటప్పుడు నంది అవార్డుల విషయంలో చిరంజీవి ప్రత్యేకంగా ఇప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని చిన్నచూపు చూసి మాట్లాడడం ఏమిటనేది ప్రశ్న.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం విషయంలో సినీ పరిశ్రమ ఒకలా ఉంటుంది. ఏపీ ప్రభుత్వం విషయంలో మరోలా వ్యవహరిస్తోంది. ఎందుకంటే తెలంగాణలో సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల ఆస్తులు, పెట్టుబడులు ఎక్కువగా ఉన్నాయి. అందుకే వారి ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం విషయంలో భయము ఉంటుంది. కానీ ఏపీ మాత్రం కేవలం ప్రేక్షక వర్గానితోపాటు వీక్షక వర్గానికి మాత్రమే పరిమితం అయింది. కేవలం ఆదాయం ఇస్తుందే తప్ప సినీ పరిశ్రమ పెద్దలకు ఇక్కడ ఆస్తులు లేవు. అందుకే ఏపీ ప్రభుత్వం పై నోరు మెదిపే సినీ పరిశ్రమ వ్యక్తులు.. తెలంగాణ ప్రభుత్వం పై మాత్రం చాలా జాగ్రత్తగా మాట్లాడుతారు. అయితే చిరంజీవి చివరిగా ఒక మాట చెప్పారు. సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తేనే జీడీపీ పెరుగుతుందనేది చిరంజీవి వాదన.

కానీ ఒక చిన్న పరిశ్రమ ఏడాది లావాదేవీలకు కూడా చిత్ర పరిశ్రమ సాటి రాదు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. వేలాదిమందికి ఉపాధినిస్తుంది ఓకే. సంప్రదాయ సాంస్కృతిక రంగం సినిమా. అంతవరకు ఓకే కానీ.. రాష్ట్ర అభివృద్ధిలో కీలకం అన్న విషయం మాత్రం ఉత్తమాటే. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ ఒక్కటే. నంది అవార్డుల పేరిట ఉన్న దానిని మార్చి గద్దర్ పేరిట ఇస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ఏపీ ప్రభుత్వం ఇస్తే ఆ అవార్డులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. బహుశా ఏపీ ప్రభుత్వం ఆ ఆలోచనతోనే నంది అవార్డులను పునరుద్ధరించలేదు. కానీ చిరంజీవి వేదికపై యధాలపంగా మాట్లాడిన వ్యాఖ్యలు ఇంతటి దుమారానికి దారి తీయడం మాత్రం ఆందోళన కలిగిస్తోం

# జనసేనలో అరవ రచ్చ

కడప, మార్చి 23, జనసేన పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జనసేన అధిష్టానానికి, స్థానిక నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేయాలని చూస్తుంటే, పార్టీలోని అంతర్గత విభేదాలు మాత్రం తీవ్రమవుతున్నాయి. తాజాగా అరవ శ్రీధర్ వ్యవహారం పార్టీలో సెగలు రేపుతోంది పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఆదేశాలు ఇచ్చింది. త్రిసభ్య కమిటీని కూడా వేసి విచారణ జరిపింది. ఈ క్రమంలో ఆయనపై కేసులు కూడా నమోదు అయ్యాయి. ఇక చర్యలు తీసుకున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, ఆయన మళ్ళీ పార్టీ జెండాతో కార్యక్రమాలు నిర్వహించడం వివాదానికి కేంద్రబిందువైంది. పార్టీ పరంగా ఆయన దూరంగా ఉండాలని అధిష్టానం చెప్పినా, శ్రీధర్ మాత్రం క్షేత్రస్థాయిలో జనసేన జెండాతో పర్యటనలు చేయడం స్థానిక నేతలను అయోమయంలో పడేస్తోంది.అరవ శ్రీధర్ తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుండటం సమాంతర వ్యవస్థగా మారిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇది కేడర్ మధ్య చీలికకు దారితీస్తోందని అధిష్టానానికి ఫిర్యాదులు అందుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం, ఇటీవల జరిగిన కొన్ని పార్టీ అంతర్గత సమావేశాల్లో అరవ శ్రీధర్ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇప్పటికే కొంతమంది నేతలు ఆయనను హెచ్చరించినట్లు తెలుస్తోంది.పార్టీ నుండి ఎలాంటి పిలుపు లేకపోయినా, కీలక నాయకులు పాల్గొనే సభల్లో, కార్యక్రమాల్లో ఆయన ప్రత్యక్షం కావడం స్థానిక నేతలకు ఇబ్బందిగా మారింది. జనసేనను ఇరుకున పెట్టడానికి వైసిపి వంటి ప్రత్యర్థి పార్టీలకు అరవ శ్రీధర్ వ్యవహారం ఒక ఆయుధంగా మారింది. ఒకవైపు క్లీన్ ఇమేజ్ కోసం ప్రయత్నిస్తున్న జనసేనకు, అరవ శ్రీధర్ లాంటి వ్యక్తుల వల్ల కలిగే డ్యామేజ్ తక్కువేమీ కాదు.

# తిరుమలలో క్రెడిట్ వార్

తిరుమల, మార్చి 23, తిరుమలలో తాజాగా ప్రారంభమైన 'ఫుడ్ సేఫ్టీ ల్యాబ్' క్రెడిట్ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈ ల్యాబ్ ఏర్పాటు తన చొరవతోనే జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. 'క్రెడిట్ చోరీ' చేయడంలో చంద్రబాబు కొత్త రికార్డులు సృష్టిస్తున్నారంటూ ఎద్దేవా చేసింది.జగన్ హయాంలోనే పునాది: గత జగన్ ప్రభుత్వ హయాంలోనే తిరుమల నాణ్యతా ప్రమాణాల కోసం ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఈఖాంఎకి ప్రతిపాదనలు పంపినట్లు వైఎస్సార్సీపీ తెలిపింది.ఆగస్టు 2023లోనే ప్రకటన: దీనికి సంబంధించి ఆగస్టు 2023లో ఈఖాంఎ సీఈఓ కమలవర్ధన్ రావు టీటీడీ అధికారులతో సమావేశమయ్యారని, ఆ రోజే ల్యాబ్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేస్తూ ఒక వీడియోను విడుదల చేసింది.ట్విట్టర్ వేదికగా విమర్శలు: గత ప్రభుత్వం చేసిన కృషిని ఇప్పుడు తన ఖాతాలో వేసుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వైసీపీ ట్వీట్ చేసింది.తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో, అత్యాధునిక పరికరాలతో టీటీడీ ఈ ల్యాబ్ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని సీఎం చంద్రబాబు ప్రారంభించగా, ఇది తమ హయాంలోనే మంజూరైన ప్రాజెక్టు అని వైసీపీ ఆధారాలతో సహా వాదిస్తోంది.



# సంతోష్ నగర్ లో యువకుడి హత్య

హైదరాబాద్ సంతోష్ నగర్లో.ఆదివారం రాత్రి సయ్యద్ లాయక్( 26) అతని స్నేహితులే హత్య చేశారు. నిందితులు ఆదిల్ మరియు సల్మాన్ అలియాస్ గోలీగా పోలీసులు గుర్తించారు. వీరంతా స్నేహితులు మరియు 'గంజా మాస్టర్స్'గా ప్రసిద్ధి చెందారు. ఇటీవల వీరందరూ క్రిమినల్ కేసుల్లో జైలు పాలయ్యారు. మృతుడిని హిందూ శ్మశానవాటిక వద్దకు పిలిచి కత్తులతో హత్య చేశారు. సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# కొత్త జిల్లాల వారీగా జడ్పీలకు రంగం సిద్ధం

విజయవాడ, మార్చి 23,ఆంధ్రప్రదేశ్లో పాలనా వికేంద్రీకరణ దిశగా మరో కీలక అడుగు పడబోతోంది. కేవలం రెవెన్యూ జిల్లాలకే పరిమితం కాకుండా, స్థానిక సంస్థల పరిధిలోనూ సమూల మార్పులకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా జిల్లా పరిషత్తుల పునర్విభజన ప్రక్రియ ద్వారా గ్రామీణ పాలనను మరింత ప్రజలకు చేరువ చేసేందుకు రంగం సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చినప్పుడు, అది కేవలం రెవెన్యూ, పోలీసు యంత్రాంగానికే పరిమితమైంది. కానీ, క్షేత్రస్థాయిలో నిధుల మంజూరు, గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో కీలక పాత్ర పోషించే జిల్లా పరిషత్తులు మాత్రం పాత 13 జిల్లాల ప్రాతిపదికనే కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి మారబోతోంది. కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం జిల్లాలతో కలిపి రాష్ట్రంలోని 28 జిల్లాల్లోనూ ప్రత్యేక జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.జిల్లా పరిషత్తుల పునర్విభజన కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదు, అది ఒక రాజ్యాంగబద్ధమైన ఆవశ్యకత. ప్రస్తుత జడ్పీ పాలకవర్గాల గడువు ఈ ఏడాది సెప్టెంబరు 24తో ముగియనుంది. చట్టప్రకారం, గడువు ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, ప్రతి జిల్లాకు ఒక జిల్లా పరిషత్తు ఉండాలి. ప్రస్తుతం ఉన్న 13 జడ్పీలు 28 జిల్లాలను కవర్ చేయడం సాంకేతికంగా, పరిపాలనాపరంగా ఇబ్బందికరంగా మారింది. 15వ ఆర్థిక సంఘం నిధులు లేదా ఇతర కేంద్ర పథకాల నిధులు జిల్లా జనాభా, భౌగోళిక విస్తీర్ణం ఆధారంగా జిల్లా పరిషత్తులకు అందుతాయి. కొత్త జడ్పీలు ఏర్పడితే, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు నేరుగా అందే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఈ ప్రక్రియ ముందున్న అతిపెద్ద సవాలు జనగణన. ఏప్రిల్ 1 నుంచి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో, కేంద్ర నిబంధనల ప్రకారం జిల్లాలు లేదా మండలాల సరిహద్దులను మార్చడానికి వీల్లేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై కేంద్రానికి ప్రత్యేక విజ్ఞప్తి చేయాలని భావిస్తోంది. "కొత్త జిల్లాల్లో జడ్పీలు ఏర్పాటు చేయకపోతే ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు" అనే పాయింట్ను ప్రభుత్వం బలంగా వినిపించనుంది. కేంద్రం మినహాయింపు ఇస్తేనే, నోటిఫికేషన్ విడుదల చేసి జడ్పీల విభజనను పూర్తి చేసే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం రాష్ట్రంలో 13 మంది జడ్పీ చైర్మన్లు మాత్రమే ఉన్నారు. పునర్విభజన జరిగితే ఆ సంఖ్య 28కి పెరుగుతుంది. ఇది రాజకీయంగా ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పెద్దపీట వేస్తుంది. కలెక్టర్ కార్యాలయం ఒకచోట, జడ్పీ కార్యాలయం మరోచోట ఉండటం వల్ల ప్రస్తుతం సమన్వయ లోపం ఉంది. కొత్త జడ్పీలు వస్తే, జిల్లా అభివృద్ధి ప్రణాళికలు మరింత వేగంగా అమలు అవుతాయి. కొత్త జడ్పీల ఏర్పాటులో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మినహాయించి కేవలం గ్రామీణ ప్రాంతాలనే పరిగణనలోకి తీసుకుంటారు. దీనివల్ల గ్రామీణ సమస్యలపై ఫోకస్ పెంచే అవకాశం ఉంటుంది.

# కన్నబాబుకు వ్యతిరేకంగా కాంట్రాక్టర్లు...

విజయవాడ, మార్చి 23, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నాయి. ఈ పనులు ఇదే వేగంతో కొనసాగాలని, 2029 ఎన్నికల నాటికి అమరావతి పూర్తి చేయాలని చాలా మంది కోరుకుంటున్నారు. అయితే ఇలాంటి సమయంలో ఏపీసీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు బదిలీ కావడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. 2025 జనవరిలో బాధ్యతలు చేపట్టిన ఆయన, కేవలం 14 నెలల కాలంలోనే బదిలీ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతకుముందు ఉన్న కాటమనేని భాస్కర్ కూడా కేవలం 7-8 నెలలు మాత్రమే పనిచేశారు. అమరావతి వంటి భారీ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇలా తరచుగా కమిషనర్లను మార్చడం వల్ల పనుల వేగంపై ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

కన్నబాబు బదిలీ వెనుక అధికారికంగా ఎలాంటి సమాచారమూ లేదు. అయితే ఆయన బదిలీకి అనేక కారణాలున్నాయని అమరావతి వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగాకన్నబాబు అమరావతి పనులను పర్యవేక్షించడానికి ఒక 'డాష్ బోర్డు'ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఏ కాంట్రాక్టర్ ఎంత శాతం పని పూర్తి చేశారో స్పష్టంగా తెలిసేది. కొంతమంది కాంట్రాక్టర్లు కేవలం 5 నుంచి 20శాతం మాత్రమే పనులు పూర్తి చేసినట్లు ఇందులో తేలింది.

ఈ పారదర్శకత వల్ల ఇబ్బంది పడ్డ కొందరు కాంట్రాక్టర్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని సమాచారం.కన్నబాబు ప్రవేశపెట్టిన కొత్త సాఫ్ట్వేర్ విధానం వల్ల కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని, దీనిపై వారు సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. మాజీ సీఎస్ ఒకరు కొందరు ఐఏఎస్ అధికారులతో నిర్వహించిన రహస్య సమావేశానికి కన్నబాబు హాజరయ్యారనే రూమర్ కూడా ఉంది, అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉందనేది తెలీదు. ప్రారంభంలో ఆయనపై రైతుల సమస్యల పట్ల అవగాహన లేదనే విమర్శలు వచ్చాయి. అయితే తర్వాత ఆయన చాలా సమస్యలను పరిష్కరించారు. అయినా ఆయన బదిలీ కావడం పలువురిని ఆశ్చర్యపరిచింది.అమరావతి నిర్మాణం అంటే కేవలం రోడ్లు, బిల్డింగ్లే కాదు.. ఇందులో భూ సమీకరణ, పర్యావరణ అంశాలు, టెక్నికల్ ఇష్యూస్ వంటి ఎన్నో సంక్లిష్టతలు ఉన్నాయి. కన్నబాబు స్థానంలో విజయరామరాజు నియమితులయ్యారు. ఆయన ఎంత సమర్థుడైనప్పటికీ, ఇంతటి సంక్లిష్టమైన ప్రాజెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవడానికి కనీసం ఏడాది సమయం పట్టవచ్చు.

ఇది పనుల పురోగతిని మందగించేలా చేసే అవకాశం ఉంది. ఒక కీలకమైన ప్రాజెక్టు పూర్తి కావాలంటే కనీసం 3-4 ఏళ్ల పాటు ఒకే కమిషనర్ను కొనసాగిస్తే బాగుంటుంది. ఇలా తరచూ మార్పులు చేయడం వల్ల ప్రాజెక్టు లక్ష్యాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.అయితే కన్నబాబు ఆకస్మిక బదిలీ వెనుక అనేక రకాల ప్రచారాలు ఉన్నాయి. అధికార వర్గాల్లో సైతం విస్మయం వ్యక్తం అవుతోంది. రాజకీయ కారణాలతోనే కన్నబాబు బదిలీ జరిగిందన్నది ప్రధాన అనుమానం. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సిఎస్ గా పనిచేసిన వ్యక్తి ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన సలహాలు సూచనల కోసమే ఈ సమావేశం పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ సమావేశానికి కన్నబాబు హాజరయ్యారని ఒక టాక్ అయితే ఉంది. ఇది తెలిసి ప్రభుత్వం వేటు వేసిందని ప్రచారంలో ఉంది. కానీ ఒక ఐఏఎస్ అధికారిగా సిఆర్డిఏ కమిషనర్ లాంటి పెద్ద పోస్టులో ఉండడం గొప్ప విషయం. అంతకంటే ఇంకా ఏం కావాలని ఆయన జగన్మోహన్ రెడ్డి ప్రాపకం కోసం ప్రయత్నిస్తారు అనేది ఒక అనుమానమే. అది అంత మాత్రం వాస్తవం కాదన్న వారు ఎక్కువ మంది ఉన్నారుమరోవైపు అమరావతి రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతోనే కన్నబాబును మార్చారన్న ప్రచారం ఉంది. అయితే ఈ విషయంలో మాత్రం వాస్తవం ఉంది. కన్నబాబు ప్రారంభంలో బాధ్యతలు తీసుకున్న సమయంలో ఇటువంటి ఫిర్యాదులు వచ్చాయి. కానీ వాటన్నింటినీ అధిగమించి కన్నబాబు బాగానే సెట్ అయ్యారు సి ఆర్ డి ఏ కమిషనర్ గా. మరోవైపు కాంట్రాక్టర్ల ఫిర్యాదు నేపథ్యంలోనే బదిలీ చేశారన్న వాదన ఉంది. ఇటీవల కన్నబాబు ఒక సాఫ్ట్వేర్ తయారు చేశారు. అమరావతి పనులకు సంబంధించిన ప్రగతి ఎప్పటికప్పుడు గుర్తించే సాఫ్ట్వేర్ అన్నమాట. ఒక డాష్ బోర్డు మాదిరిగా ఆ సాఫ్ట్వేర్ తయారు చేశారు. అయితే దీనిపై కాంట్రాక్టర్లు ఆవేదనతో ఉన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతోనే కన్నబాబును తొలగించారు అన్నది ఒక వాదన.అమరావతి రాజధాని అనేది ఒక వ్రతంలా చేయాలి. ఒక ఉద్యమంలా నిర్మాణం చేపట్టాలి. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అది.

అటువంటి ప్రాజెక్టుకు సిఆర్డిఏ కమిషనర్ కీలకం. కానీ ఇలా ఎప్పటికప్పుడు కమిషనర్లు మార్చడం ద్వారా ఆ ప్రభావం పనులపై పడుతుంది. ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ అమరావతి రాజధాని పనుల్లో జాప్యం జరుగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. ఇటువంటి సమయంలో రకరకాల కారణాలు చెప్పి కమిషనర్లను మార్చడం మాత్రం సహేతుకం కాదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇప్పుడు వస్తున్న కమిషనర్ విజయరామరాజు శాశ్వతమా? తాత్కాలికమా? అన్నది తెలియాల్సి ఉంది.

# మంత్రి పదవి కోసం స్పీడ్ తగ్గించారా

నెల్లూరు, మార్చి 23, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఏపీ పాలిటిక్స్లో పరిచయం అక్కరలేని పేరు. 2014, 2019లో రెండుసార్లు వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి..గత ఎన్నికలకు ముందు ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసి సైకిల్ ఎక్కారు. నెల్లూరు రూరల్లో మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. అలాంటి కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి ఫైర్ బ్రాండ్ లీడర్గా..ఓవైపు వైసీపీని టార్గెట్ చేస్తూనే..మరోవైపు నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ పెడుతూ వచ్చారు. వందల కోట్ల నిధులతో నెల్లూరు రూరల్లో ఓ రేంజ్లో డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టి సీఎం చంద్రబాబుతో ప్రశంసలు పొందారు. పనితీరులో రాష్ట్రవ్యాప్తంగా 32వ స్థానం, నెల్లూరులో ఫస్ట్ ప్లేస్ సొంతం చేసుకున్న ఎమ్మెల్యే కోటంరెడ్డికి..విస్తరణలో మంత్రి పదవి పక్కా అంటూ ప్రచారం జరుగుతోంది. అందుకు తగ్గట్లే ఆయన కూడా దూకుడు పెంచుతూ వచ్చారు. కానీ కొన్ని రోజులుగా ఆయన తన రూట్ను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే ఎమ్మెల్యే కోటంరెడ్డికి నెంబర్ వన్ ప్లేస్ దక్కడం..సీఎం చంద్రబాబు దగ్గర ప్రశంసలు పొందడం వెనుక ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుడు గిరిధర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నది పబ్లిక్ టాక్. ఎమ్మెల్యే కోటంరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేనప్పుడు ఆ లోటు కనిపించకుండా గిరిధర్ రెడ్డి ప్రజల్లో తిరుగుతూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారట. ఒక్క మాటలో చెప్పాలంటే కోటంరెడ్డి గిరిధర్ రెడ్డే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అని ప్రజలు చెప్పుకునేలా వందల కోట్లతో అభివృద్ధి పనులను దగ్గరుండి జరిపిస్తున్నారట. ఇలా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించడం వల్లే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డికి మంచి పేరు, ప్రశంసలు దక్కుతున్నాయని తెలుగు తమ్ముళ్లే చర్చించుకుంటున్నారట.అయితే ఒక పక్క మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నప్పటికీ ఎమ్మెల్యే కోటంరెడ్డి నెక్ట్స్ టార్గెట్ తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని ఎమ్మెల్యేను చేసుకోవడమేనట. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి తాను పోటీ చేయనని తన తమ్ముడే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని పలు సందర్భాల్లో చెప్పారు కోటంరెడ్డి. సోదరుడిని ఎమ్మెల్యే చేసేందుకు అమాత్య ఆశలను కూడా అలా పక్కన పెట్టి..నియోజకవర్గంపైనే ఫుల్ ఫోకస్ పెట్టారట కోటంరెడ్డి.రెండేళ్లు పూర్తికాక ముందే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.613 కోట్లతో చంద్రన్న రహదారులు, చంద్రన్న పార్కులు, చంద్రన్న వెలుగులు, బ్రిడ్జిల అభివృద్ధి పనుల జాతర చేపట్టారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. ఎక్కడా అవినీతికి తావు లేకుండా..ప్రతి పైసా ఖర్చు వివరాలను ప్రజలకు తెలిపేలా ఒక బుక్ లెట్ తయారు చేసి పబ్లిక్ డొమెయిన్లో ఉంచారట. అభివృద్ధి పనులకు సంబంధించిన బుక్లెట్ను సీఎం చంద్రబాబుకు కూడా చూపించారట ఎమ్మెల్యే కోటంరెడ్డి. వీటిలో కొన్ని పూర్తి కాగా..ఇంకొన్ని చివరి దశలో..మరి కొన్ని టెండర్ల దశలో ఉన్నాయని అంటున్నారు. ఇటీవల 339 పనులను ఒకేసారి స్థానిక ప్రజలతో శంకుస్థాపన చేసి 60 రోజుల్లోనే పూర్తి చేసి రికార్డు సృష్టించారు కోటంరెడ్డి. మరోసారి రూ.27 కోట్లతో ఈ నెల 22న స్థానిక ప్రజల చేత 240 చోట్ల ఒకేసారి ప్రారంభోత్సవాలు చేసేందుకు సిద్ధమవుతున్నారట.పక్కా వ్యూహం ప్రకారమే నియోజకవర్గ డెవలప్మెంట్కు టాప్ ప్రయారిటీ ఇస్తున్నారట కోటంరెడ్డి. తనకు మంత్రి పదవి వస్తే సంతోషం. కానీ వచ్చే ఎన్నికల్లో తమ్ముడిని ఎమ్మెల్యే చేసి తీరాలని పట్టుదలతో ఉన్నారట. కోటంరెడ్డికి అమాత్య యోగం ఎప్పుడు దక్కుతుందో? సోదరుడిని ఎమ్మెల్యే చేసేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# ముద్రగడకు నో చెప్పిన జగన్



కాకినాడ, మార్చి 23, రాజకీయాల్లో ముద్రగడ పద్మనాభానిది ప్రత్యేక స్థానం. 1978లోనే చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి తో పాటు అసెంబ్లీలో అడుగు పెట్టారు. కానీ రాజకీయంగా స్థిరత్వం ఉండదన్న విమర్శ ఆయనపై ఉంది. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. అక్కడ టిడిపి నాయకత్వంతో విభేదించి కాంగ్రెస్ లోకి వచ్చారు. కాంగ్రెస్ నుంచి బిజెపి.. అక్కడి నుంచి వైసీపీలో చేరారు. మొన్నటి ఎన్నికలకు ముందు జనసేనలో చేరాలని భావించారు. వీలుకాకపోయేసరికి వైసీపీలో చేరారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ముందు కొత్త డిమాండ్ పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. కానీ జగన్ మాత్రం ఆలోచనలో పడినట్లు సమాచార ముద్రగడ పద్మనాభం తన కుమారుడితో కలిసి ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కోసం గట్టిగానే పనిచేశారు. ఏకంగా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు. అలా చేయకపోతే తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని సవాల్ చేశారు. కానీ ఫలితం లేకపోయింది. పేరు మార్చుకోవాల్సి వచ్చింది. అయితే ముద్రగడ పద్మనాభం పెద్దరికాన్ని గౌరవించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పబ్లిక్ అడ్వైజరీ కమిటీలో ఆయనకు స్థానం ఇచ్చారు. అయితే ఈ కమిటీ టిడిపి పోలిట్ బ్యూరో మాదిరిగా కాదు. పెద్దగా అధికారాలు కూడా ఉండవు. అందుకే తనకు పార్టీలో పెద్ద పదవి ఇవ్వాలని ముద్రగడ జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నట్లు తెలుస్తోంది.ముద్రగడ పద్మనాభం ఉభయ గోదావరి జిల్లాల బాధ్యతలను తనకు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే ఆయనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చాలామంది విభేదిస్తున్నట్లు సమాచారం. ఎప్పుడో పాతకాలపు రాజకీయాలు అనుసరిస్తుంటారు ముద్రగడ పద్మనాభం. అందుకే పెద్దగా ఎవరికీ నచ్చరు. ఏ కాపు రిజర్వేషన్ ఉద్యమంతో ముందుకు వెళ్లారు అదే కాపులు ఇప్పుడు ఆయనను నమ్మేస్థితిలో లేరు. మరోవైపు గోదావరి జిల్లాలో జనసేన ప్రభావం అధికంగా ఉంది. ఇటువంటి సమయంలో ముద్రగడ పద్మనాభం కు ఉపయోగ గోదావరి జిల్లాల బాధ్యతలు ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే జగన్ ఆ పదవి ఇచ్చేందుకు అంగీకరించరు. మరోవైపు చూస్తే ముద్రగడ తరచూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వయోభారంతో ఇబ్బందులు ఉన్నాయి. అయితే జగన్ ఇప్పుడు పదవి ఇవ్వకపోతే ముద్రగడ నిర్ణయం ఎలా ఉంటుంది అనేది చూడాలి.

## ఉప్పల్, బాగయత్ లో బైక్ ను ఢీకొన్న టిప్పర్ వాహనం
## నాగోల్ కు చెందిన తుమ్మ శారద(46) అక్కడికక్కడే మృతి..






మేడ్చల్ ఉప్పల్ ఏసియన్ థియేటర్ నుండి నాగోల్ వైపు మహిళ బైక్ పై వెళ్తుండగా ఉప్పల్ బాగాయత్ లో బాలాజీ వైన్స్ సమీపంలో టిప్పర్ వాహనండ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనం నడిపి ఆమె వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టాడు. దీంతో ఆమె కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు తుమ్మల శారద 946). సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## కొత్తూరు మండల కేంద్రంలో ముమ్మరంగా పోలీసుల తనిఖీలు
## వాహనచోదకులకు అవగాహన కల్పించిన ఎస్ఐ కె. వెంకటేష్

శ్రీకాకుళం కొత్తూరు మండలం : మండల కేంద్రం కొత్తూరులో స్థానిక ఎస్ఐ కె వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీకాకుళం రోడ్డులో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించి విజిబుల్ పోలిసింగ్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, బైక్ లు నడిపేవారికి తప్పకుండా హెల్మెట్ ఉండాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్దాలు అక్రమంగా రవాణా చేయటం నేరమని వాహనాలకు సరియైన పత్రాలు లేనివారి దగ్గర, డ్రైవింగ్ లైసెన్స్ లు లేని వారి నుండి అపరాధ రుసుము వసూలు చేశారు. సరైన పత్రాలు లేనివారిపై కేసులు నమోదు చేశారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేసుకోవాలని ఎస్సై కె.వెంకటేష్ వారికి అవగాహన కల్పించారు.ఈ ముమ్మర తనిఖీల్లో కొత్తూరు ఏఎస్సై గోవిందరావు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావుతో పాటు మిగతా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారం... భారం...

న్యూఢిల్లీ, మార్చి 23, ఇరాన్?అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం, గల్ఫ్ దేశాల్లోయిని ఆయిల్ రిఫైనరీలు, ఎల్పీజీ కంపెనీలపై ఇరాన్ చేస్తున్న దాడులతో క్రూడ్ ఆయిల్ సరఫరా, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 105 డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలో అన్ని దేశాలు ఆయిల్ ధరలు పెంచుతున్నాయి. మన దేశంలో గ్యాస్ ధర పెరిగింది. మరోవైపు వంటనూనెతోపాటు చాలా రకాల వస్తువులపై యుద్ధం ప్రభావం పడింది. దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇది ప్రజల జీవన ఖర్చులను మరింత భారపడేస్తోందని కాంగ్రెస్ విమర్శించింది.రెండు వారాల్లోనే అనేక కీలక ఉత్పత్తులు, సేవల ధరలు గణనీయంగా పెరిగాయి. ఇది ఆర్థిక విధానాలు, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావాల వల్లేనా, లేక ఇతర కారణాలా అనే చర్చకు దారితీసింది.కాంగ్రెస్ పార్టీ తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య సిలిండర్ ధర రూ.100కుపైగా పెరిగింది. గృహ సిలిండర్ ధర రూ.60 పెరిగింది. వంట నూనెల ధర రూ.10 నుంచి రూ.30 వరకు పెరిగింది. పారిశ్రామిక డీజిల్ లీటర్‌కు రూ.20కిపైగా పెరిగింది. అధిక గ్రేడ్ పెట్రోల్ లీటర్‌కు రూ.2కుపైగా పెరిగింది. ఫుడ్ డెలివరీ సర్వీస్‌లు ఆర్డర్‌కు రూ.2 పెంచాయి. విమాన చార్జీలు రూ.400 నుంచి రూ.2,000 వరకు పెరిగాయి. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ సెట్‌కు రూ.30?50 వరకు పెరిగింది. కుకింగ్ అప్లయన్స్‌లు (ఇండక్షన్) ధరలు 35?45% పెరిగాయి. ఇవి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి,

## సూర్య కిరణాల తేజస్సులో విరాజిల్లిన శ్రీ కోదండరాముడు

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి.తరువాత ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిచారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**మార్చి 24న రథోత్సవం :** శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 7.30 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 8.30 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

# ఏస్ వాహనం బోల్తా పలువురికి గాయాలు

అన్నమయ్య బి.కొత్తకోట (మం) పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ ఘాట్ రోడ్డులో పెనుప్రమాదం తప్పింది. హార్సిలీ హిల్స్ ఘాట్ రోడ్డులోని మూడవ మలుపు వద్ద స్టీరింగ్ రాడ్ తెగిపోవడంతో టాటా ఏస్ వాహనం బోల్తాపడింది. మదనపల్లి నుండి పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి హార్సిలీ హిల్స్ సందర్శనకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘాట్ రోడ్లలో గూడ్స్ వాహనాలలో ప్రజలు నిర్లక్ష్యంగా వెళ్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు.

# భవిష్యత్తును నిర్ణయించే 13 జిల్లాలు...
## సిలిగురి కారిడార్ కీలకం..

కోల్ కత్తా, మార్చి 23, (న్యూస్ పల్స్) రత దేశం యొక్క రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్తును దేశంలోని కేవలం 13 జిల్లాల జనాభా స్వరూప స్వభావాలు నిర్ణయించబోతున్నాయి. ఈ 13 జిల్లాల జనాభా 2.80 లక్షల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని, అది భారత్‌లో ఉంటుందా.. వెళ్లిపోతుందా వేరే దేశం అవుతుందా అన్నది నిర్ధారిస్తుంది. ఈ 2.80 లక్షల చదరపు కిలోమీటర్లు 7 రాష్ట్రాలతో కలిసి ఉన్నాయి. ఈ 13 జిల్లాలు అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్ 100 కి.మీ పొడవు. 22 కి.మీ వెడలప్పు ఉన్న ఈ కారిడార్‌కు సమీపంలో అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన 13 జిల్లాలు రాబోయే పది ఇరవై ఏళ్లలో భారత దేశంపు భాగ్యాన్ని నిర్ధారించడంతోపాటు ఇండియా మ్యాప్ ఎలా ఉంటుందో డిసైడ్ చేస్తుంది.

సిలిగురి 100 కి.మీ. పొడవు, 22 కి.మీ. వెడల్పు కలిగిన చిమటాగా ఈశాన్య భారతంలోని 7 రాష్ట్రాలను దేశ మిగిలిన భాగంతో కలుపుతుంది. ఈ కారిడార్ సమీపంలో బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లోని 13 జిల్లాలు ఉన్నాయి, ఇవి 2.8 లక్ష చ.కి.మీ. విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్తును, దేశ మ్యాప్ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తాయి.బిహార్‌లోని అరరియా, పూర్ణియా, కటిహార్, కిషన్‌గంజ్ జిల్లాలు 38?68% ముస్లిం జనాభా కలిగి ఉన్నాయి. బంగ్లాదేశ్‌కు సమీపంలో ఉన్నాయి. మొత్తం జనాభాలో బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారే ఎక్కువ. ఇక పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ కూడా ముస్లిం జనాభా కలిగిన దేశాలే. ఉత్తర బెంగాల్‌కు కీలకం, హిందూ?ముస్లిం సమతుల్యం జార్ఖండ్‌కు చెందిన పాకూరు, గోడ్డా, సాహిబ్‌గంజ్, దుమ్కా, జమతారా, దేవఘర్ గిరిజన జిల్లాలు 44 శాతం ఉన్న వీరి జనాభా ఇప్పుడు 22 శాతానికి పడిపోయింది. ఇక ముస్లిం జనాభా 7 శాతం నుంచి 24 శాతానికిపెరిగింది. ఈ జిల్లాల్లో ముస్లిం జనాభా పెరుగుదల బంగ్లాదేశ్ చొరబాటు, సంఘటనా ప్రభావాలతో ముడిపడి ఉంది.1946 ముస్లిం లీగ్ తీర్మానం ఈ జిల్లాలను బెంగాల్‌లో కలపాలని డిమాండ్ చేసింది. శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రయత్నాలతో హిందూ బలమైన ప్రాంతాలు బెంగాల్‌లో ఉంచబడ్డాయి. 1956 వరకు ఈ ప్రాంతాల్లో విభజన ఉద్రిక్తతలు కొనసాగాయి. పాకిస్తాన్ 1940 నుంచి ఈ జిల్లాలపై కన్ను పెట్టింది.13 జిల్లాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భద్రతను, రాజకీయ శక్తిని ప్రభావితం చేస్తాయి. బీజేపీ బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిపక్ష ఆధిపత్యం పెరిగే అవకాశం. ఇటీవల బిహార్ నేత ప్రకటనలు సిలిగుడి 'నెక్'ను లక్ష్యంగా చేసుకున్నాయి. 2050 నాటికి భారత్ 170 కోట్ల జనాభాకు చేరుకుంటుంది, ఈ ప్రాంతాలు దానిలో కీలక పాత్ర పోషిస్తాయి.

# కాంగ్రెస్ కు వరుస షాక్

గౌహాతి, మార్చి 23, (న్యూస్ పల్స్) శంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది. పొత్తులు, సీట్ల సర్దుబాట్లు కూడా కొలిక్కి వచ్చాయి. నామినేషన్లు వేసిన అభ్యర్థులు, పార్టీలు ప్రచారం జోరు కూడా పెంచుతున్నాయి. అయితే కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో కాంగ్రెస్ బలంగా కనిపిస్తోంది. అయితే ఈ సమయంలో ఆ పార్టీ నేతలు షాక్ ఇస్తున్నారు. పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు భూపేంద్ర బోరా తర్వాత మార్గరీటా ఎంపీ ప్రద్యుత్ బోర్డులై రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఆయన కుమారుడు ప్రతీక్ కూడా పార్టీ టిక్కెట్ తిరస్కరించి పోటీకి సిద్ధం కాదని ప్రకటించడంతో పార్టీకి మరింత షాక్.ప్రద్యుత్ బోర్డులై, నాగావ్ లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు గెలిచిన కాంగ్రెస్ ఎంపీ, అంతర్గత విభేదాల కారణంగా పార్టీకి రాజానామా చేశారు. భూపేంద్ర బోరా రాజీనామా తర్వాత ఇది మరో దెబ్బ. మార్గరీటా అసెంబ్లీ స్థానానికి ప్రతీక్ బోర్డులై ప్రకటించింది కాంగ్రెస్. అయితే తాను పోటీ చేయనని తెలిపారు. ఈ సంఘటనలు పార్టీ స్థిరత్వాన్ని దెబ్బతీశాయి.ప్రద్యుత్ రాజీనామాతో పాటు 80 మంది కీలక కార్యకర్తలు కాంగ్రెస్ వదిలేశారు. ఎన్నికల ముందే ఈ సంఖ్యలో వలసలు పార్టీ ఓటు బ్యాంకును బలహీనపరుస్తున్నాయి. బీజేపీ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మీడియా ద్వారా మాజీ కాంగ్రెస్ నేతలను ఆకర్షిస్తూ పార్టీ బలం పెంచుకుంటోంది.కాంగ్రెస్‌లో అభ్యర్థి ఎంపిక, నాయకత్వ విభేదాలు ప్రధాన కారణాలు. ఒకప్పుడు అస్సాంలో బలమైన పార్టీగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ ఆధిపత్యం ముందు బలహీనపడుతోంది. రాహుల్, ప్రియాంక గాంధీ ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. ఈ వలసలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతాయి.బీజేపీ ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని కాంగ్రెస్ బలహీనతను హైలైట్ చేస్తోంది. మార్గరీటా స్థానంలో తండ్రి?కొడుకుల విభజన రాజకీయ ఆసక్తిని రేపుతోంది. కాంగ్రెస్ ఈ సంక్షోభాన్ని అధిగమించకపోతే అస్సాంలో మరింత బలహీనపడుతుంది.

# అడ్డంగా బుక్కైన రోహిత్...

హైదరాబాద్, మార్చి23, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన మాదకద్రవ్యాల పార్టీకి సంబంధించి కీలక నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ సాగిస్తున్న క్రమంలో విస్మయకర వాస్తవాలు కళ్ళ ముందు కనిపిస్తున్నాయి. మొదట్లో ఈ వ్యవహారం వెనక దుబాయ్ ఆస్తులు.. బినామీ వ్యక్తులు ఉన్నారని ప్రచారం జరిగింది. అయితే అంతకుమించిన దారుణమైన నిజాలు ఈ వ్యవహారం వెనుక ఉన్నాయని సమాచారం.ఈ పార్టీకి మాదక ద్రవ్యాలను సరఫరా చేసిన అభిషేక్ సింగ్ ప్రస్తుతం మహేశ్వరం ఎస్ఓటి పోలీసుల అదుపులో ఉన్నారు. ఆయనను శంషాబాద్ తరలించారు. అక్కడ ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ సాగిస్తున్నారు. రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ కుమార్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అభిషేక్ సింగ్ ను పోలీసులు విచారించారు. రోహిత్ రెడ్డి, అభిషేక్ మధ్య అనేక పర్యాయాలు మాదకద్రవ్యాల కొనుగోలు జరిగినట్టు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య జరిగిన ఫోన్ కాల్ సంభాషణలను కూడా పోలీసులు గుర్తించినట్టు సమాచారం. బ్యాంకు ఖాతాల ఆధారంగా రోహిత్ రెడ్డి భారీగానే నగదును అభిషేక్ కు బట్వాడా చేసినట్టు తెలుస్తోంది. మొత్తంగా ఐదు వీకెండ్ పార్టీలలో అభిషేక్ రోహిత్ రెడ్డికి మాదక ద్రవ్యాలను సరఫరా చేసిన సమాచారం. గతంలో 14 సార్లు.. వీకెండ్ పార్టీలు కలుపుకొని మొత్తం 19 సార్లు రోహిత్ రెడ్డి కి అభిషేక్ మాదకద్రవ్యాలను సరఫరా చేసినట్టు సమాచారం.వ్యవసాయ క్షేత్రంలో జరిగిన పార్టీలో రోహిత్ రెడ్డి డ్రైవర్ శరత్ కుమార్ కు అభిషేక్ నిషేధిత మత్తు పదార్థం అందించిన సమాచారం. ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారుల విచారణలో ఇదే తేలింది. అభిషేక్ కు భారీగా నెట్వర్క్ ఉందని.. అందులో చాలామంది కస్టమర్లు ఉన్నారని సమాచారం.అభిషేక్ ఐటీ ఉద్యోగిగా పని చేస్తున్నాడని.. అతడు మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నాడని.. గోవా, బెంగళూరు ప్రాంతంలో ఉన్న నైజీరియన్ వ్యక్తుల వద్ద నిషేధిత మత్తు పదార్థాలను కొనుగోలు చేసి .. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాలు.. వీకెండ్ పార్టీలకు సరఫరా చేస్తాడని సమాచారం. ఈ క్రమంలోనే రోహిత్ రెడ్డి.. బాబిలోన పబ్ నిర్వాకుడు అర్జున్ రెడ్డికి.. నిషేధిత మత్తు పదార్థాలను అభిషేక్ అందించినట్టు తెలుస్తోంది. అభిషేక్ కాల్ లిస్టులో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించిన ప్రత్యేక దర్యాప్తు బృందం.. అతని కస్టమర్లపై కూడా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. రోహిత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన పార్టీలో పాల్గొన్న వ్యక్తుల వివరాలను కూడా సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. రోహిత్ రెడ్డికి మాత్రమే కాకుండా కౌశిక్ రవితో కూడా అభిషేక్ కు సంబంధం ఉన్నట్టు తెలుస్తోంది..రోహిత్ రెడ్డి పార్టీ వ్యవహారంలో మరో వ్యక్తి వెలుగులోకి వచ్చాడు. రోహిత్ రెడ్డికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రంలో కొంత భాగాన్ని ఏలూరు ప్రాంతానికి చెందిన మరవలేని రమేష్ గతంలో బాడుగకు తీసుకున్నాడు. ఇందులో నాటు కోళ్లను పెంచుతున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నాడు. అయితే ఆరోజు జరిగిన పార్టీకి తమ ప్రాంతానికి చెందిన ఎంపీ పుట్టా మహేష్ హాజరవుతున్న నేపథ్యంలో రమేష్ అక్కడికి వచ్చాడు. పార్టీలో మద్యం తాగాడు. పోలీసులు దాడులు చేసే సమయానికి రమేష్ అక్కడే ఉండడంతో అరెస్ట్ చేశారు. అతడి మీద ఎక్సైజ్ యాక్ట్ లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# మూడు నెలల్లో 28 మంది మృతి..
## 'కీడు' సోకిందని ఊరు ఖాళీ చేసిన గ్రామస్థులు

కరీంనగర్ జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో గత మూడు నెలలుగా వరుసగా 28 మంది వివిధ కారణాలతో మరణించడం తీవ్ర ఆందోళన కలిగించింది. గ్రామానికి ఏదో 'కీడు' సోకిందని బలంగా నమ్మిన గ్రామస్థులు, పురోహితుడి సూచన మేరకు వింత నిర్ణయం తీసుకున్నారు. ఒక రోజంతా ఊరు ఖాళీ చేసి పొలాల్లో 'కీడు వంటలు' వండుకోవాలని నిర్ణయించుకున్నారు. దీని కోసం తెల్లవారుజామునే ఇళ్లకు తాళాలు వేసి, డప్పు చాటింపు వేయించి మరీ ఊరి బయటకు వెళ్లారు. ఇలా చేస్తేనే గ్రామానికి పట్టిన పీడ విరుగడవుతుందని వారు విశ్వసిస్తున్నారు

# సమ్మర్ మూవీస్ పై ఆశలు

హైదరాబాద్, మార్చి 23, సంవత్సరం తెలుగు సినిమా ఇండస్ట్రీల హవా కొనసాగుతుందనే చెప్పాలి. సంక్రాంతికి 'మన శంకర్ వరప్రసాద్' సినిమాతో చిరంజీవి భారీ సక్సెస్ ని సాధించాడు. 400 కోట్ల వరకు కలెక్షన్స్ ని కొల్లగొట్టాడు. సంక్రాంతి సీజన్ బాగా కలిసి రావడంతో ఆ తర్వాత కూడా సినిమా ఇండస్ట్రీకి భారీ లాభాలు వస్తాయని అంచనాలో సినిమా మేధావులైతే ఉన్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే రీసెంట్ గా రిలీజ్ అయిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా సైతం పాజిటివ్ టాక్ ను సంపాదించుకొని ముందుకు సాగుతుంది. ఇక అడివి శేష హీరోగా చేస్తున్న 'డకాయిట్' సినిమా సైతం ఏప్రిల్ నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అలాగే శర్వానంద్ బైకర్ సినిమా వస్తుంది. నిఖిల్ హీరోగా చేస్తున్న స్వయంభూ సినిమా కూడా ఈ సమ్మర్ లోనే వస్తుంది?ఇక ఈ సినిమాలతో పాటు గా ఏప్రిల్ 30 వ తేదీన రామ్ చరణ్ హీరోగా చేస్తున్న 'పెద్ది' సినిమా సైతం భారీ అంచనాలతో బరిలోకి దిగబోతుంది.ఇక మే నెలలో ఏ సినిమాలు రాబోతున్నాయి అనే విషయం మీద ఇంకా సరైన క్లారిటి రానప్పటికి మొత్తానికైతే ఈ సినిమాలన్ని భారీ విజయాలను సాధిస్తాయనే కాన్ఫిడెన్స్ ను వ్యక్తం చేస్తున్నారు. పెద్ది సినిమా ఈ సమ్మర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్ హిట్ గా నిలువబోతుందనే వార్తలు కూడా వస్తున్నాయి.ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది అంటూ మేకర్స్ చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే ఈ సినిమా మీద ప్రేక్షకుల్లో విశేషమైన హైప్ కూడా ఉంది. ఇక ఇలాంటి క్రమంలోనే ఇండియన్ సినిమా ఇండస్ట్రీని షేక్ చేసేలా రామ్ చరణ్ పెద్ది సినిమాతో భారీ రికార్డులను కొల్లగొడతాడా? లేదా అనేది కూడా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీ కొంతవరకు డౌన్ లో ఉంది.దీనిని టాప్ లెవెల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత రామ్ చరణ్ మీదే ఉంది అంటూ పలువురు సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాల్ని తెలియజేస్తుండటం విశేషం?చూడాలి మరి ఈ సినిమా ఎలాంటి సక్సెస్ ను సాధిస్తుంది. తద్వారా మరోసారి తెలుగు సినిమా స్థాయి పెరుగుతుందా లేదా అనేది?

# స్టెరాయిడ్ విక్రయం.. ఇద్దరు అరెస్టు



హైదరాబాద్ హైదరాబాద్ పాతబస్తీ చదర్ఘాట్లో నిషేధిత స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయిస్తున్న ముఠా గుట్టు ను చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేసారు. ఓల్డ్ మలక్ పేట కి చెందిన షేక్ సమీర్, వసీం ఖాన్లను నిషేధిత స్టెరాయిడ్ మెఫెంటర్మైన్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్నరు అనే సమాచారం తో వీరిని అదుపులోకి తీసుకొని వీరి వద్ద నుండి 20 స్టెరాయిడ్ ఇంజెక్షన్లు , 3 ఫోన్లు, ఒక బైక్ లను సీజ్ చేశారు. ఢిల్లీ నుంచి కొరియర్ ద్వారా తెప్పించి అక్రమంగా అమ్ముతున్నట్లు పోలీసులు విచారం లో నిందితులు వెల్లడించారు. మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

# గచ్చిబౌలి, రాయదుర్గంలలో భారీగా పెరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, మార్చి23, హైదరాబాద్ నగరంలో ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. గత ఫిబ్రవరి నెలలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు 32 శాతం మేర పెరిగాయి. అధిక విలువ కలిగిన ఇళ్లకు అధికంగా డిమాండ్ ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. గౌచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి ప్రాంతాల్లో అధిక విలువ ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు పేర్కొంది. అత్యధికంగా ఒక్క ఫ్లాట్ రూ.8.90 కోట్లు పలికినట్లు తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో సొంతిల్లు కొనుగోలు చేయాలనుకుంటున్న వారి సంఖ్యా పెరుగుతోంది. దీంతో ప్రస్తుతం ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. హైదరాబాద్ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరి నెలలో 5988 ట్రాన్సాభన్లు జరిగితే ఈ ఏడాది 2026 6179కి పెరిగాయి. ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపాదికన చూసుకుంటే రెండు శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది 2026, జనవరి నెలలో 4686 యూనిట్లతో పోలిస్తే ఫిబ్రవరి నెల రిజిస్ట్రేషన్లు 32 శాతం పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్లో ఇళ్ల ట్రాన్సాభన్లు ప్రైమరీ, సెకండరీ మార్కెట్లో జరుగుతుంటాయి. కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల్లో నేరుగా బిల్డర్ నుంచి కొనే మార్కెట్ను ప్రైమరీగా పరిగణిస్తారు. ఈ నివాసాలను తిరిగి అమ్మితే ఒక యజమాని నుంచి మరొక వ్యక్తి కొనుగోలు చేస్తారు. దీన్ని సెకండరీ మార్కెట్ గా గుర్తిస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలతో పాటుగా సంగారెడ్డి జిల్లాలోని కొంత భాగం కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేటే పరిధిలోకి వస్తుంది. ఫిబ్రవరి నెలలో మొత్తం 28 రోజులో అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగినట్లు నివేదిక పేర్కొంది.రిజిస్ట్రేషన్ ట్రాన్సాక్షన్లలో కోటి రూపాయలు అంత కంటే ఎక్కువ విలువైన ఇళ్ల వాటా 18 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 6 శాతం పెరిగాయి. సగటు చదరపు అడుగు విలువ ఏడాది కాలంలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో 3 శాతం, రంగారెడ్డి జిల్లాలో 6 శాతం, సంగారెడ్డి జిల్లాలో 7 శాతం మేర ధరలు పెరిగాయి. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల సగటు చదరపు అడుగు రూ.4457 గా ఉంది. ఫిబ్రవరి నెలలో రూ.4139 కోట్ల విలువైన ట్రాన్సాక్షన్లు జరిగితే వాటిలో కోటి రూపాయలపై విలువ కలిగిన ఇళ్ల విలువే 48 శాతంగా ఉందిఅధిక విలువ ఉన్న నివాస లావాదేవీలు ఐటీ కేంద్రంగానే అధికంగా జరిగాయి. అత్యధికంగా 3 వేల చదరపు అడుగుల కంటే అధిక వైశాల్యం కలిగినవి ఉన్నాయి. విలువ పరంగా మొదటి నాలుగు ట్రాన్సాన్లు గమనిస్తే నార్సింగిలో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విలువ రూ.8.90 కోట్లు నమోదైంది. ఆ తర్వాత గచ్చిబౌలిలో రూ.7.93 కోట్లు, రాయదుర్గంలో రూ.6.54 కోట్లు, షేక్ పేట్లో రూ.6.34 కోట్లతో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ జరిగింది. నెలల వారీగా చూసుకుంటే హైదరాబాద్ నగరంలో జనవరిలో 2025లో 5464 రిజిస్ట్రేషన్లు జరగగా 2026లో 4686 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఇక ఫిబ్రవరి నెలలో 2025లో 5988 యూనిట్లు రిజిస్టర్ కాగా అది ఫిబ్రవరి నెలలో 6179గా నమోదైందివిస్తీర్ణం పరంగా చూసుకుంటే 500 చదరపు అడుగు లోపు ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు 3 శాతం పెరిగాయి, 501-1000 చ.అ.లోపు ఇళ్లు 15 శాతం, 1001-2000లోపు ఇళ్లు 66 శాతం, 2001-3000 చ.అ.లోపు ఇళ్లు 13 శాతం, 3000 పైన ఇళ్లకు 3 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి. జిల్లాల వారీగా చూస్తే హైదరాబాద్ నెలలో 14 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 45 శాతం, రంగారెడ్డిలో 41 శాతం ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి.

# జీవన్ రెడ్డి పార్టీ మారుడే



కరీంనగర్, మార్చి23, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి జగిత్యాల పులిగా పేరుగాంచిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిపైనే ఉంది. నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విధేయత కలిగిన ఒక ధీశాలి.. ఇప్పుడు అదే పార్టీకి 'గుడ్ బై' చెప్పే దిశగా అడుగులు వేయడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. అయితే జీవన్ రెడ్డిని పార్టీ వీడకుండా చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ రంగంలోకి దిగింది. మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. జీవన్ రెడ్డి ఇంటికెళ్లి బుజ్జగింపులు చేశారు. అయితే అవి ఫలించలేదు.జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత చేజారితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీకి భారీ నష్టం జరుగుతుందని గ్రహించిన కాంగ్రెస్ హైకమాండ్.. మంత్రులను పంపించింది. జీవన్ రెడ్డి నివాసంలో వీళ్లు గంటల తరబడి చర్చలు జరిపారు. "మీరు పార్టీకి మూలస్తంభం, మీ గౌరవానికి భంగం కలగకుండా చూస్తాం" అని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే, జీవన్ రెడ్డి మాత్రం మెత్తబడలేదు. తన అనుచరులపై కేసులు పెట్టడం, అభివృద్ధి పనుల్లో తనను పక్కన పెట్టడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, "ఇక గౌరవం లేని చోట ఉండలేను" అని కుండబద్దలు కొట్టినట్లు తెలుస్తోంది. అంతకుముందు ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

పార్టీ వీడేందుకు జీవన్ రెడ్డి సిద్ధమయ్యారన్న సమాచారం వినగానే ప్రత్యర్థి పార్టీలు అలర్ట్ అయ్యాయి. ఆయన్ను తమ పార్టీలోకి లాగేందుకు బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. జీవన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ లో చేరేందుకు సుముఖంగా ఉన్నట్టు సమాచారం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లతో ఆయన చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. జీవన్ రెడ్డికి ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో సముచిత స్థానంతో పాటు, పార్టీలో కీలక బాధ్యతలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు టాక్. 25న ఆయన కాంగ్రెస్ పార్టీకి అధికారికంగా గుడ్ బై చెప్పే అవకాశం కనిపిస్తోంది. ఆ తర్వాత భారీ బహిరంగ సభ ద్వారా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందిమరోవైపు బీజేపీ కూడా జీవన్ రెడ్డి లాంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఇప్పటికే రంగంలోకి దిగి జీవన్ రెడ్డిని సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. హిందుత్వ ఓటు బ్యాంక్కు జీవన్ రెడ్డి వ్యక్తిగత చరిష్మా తోడైతే, ఉత్తర తెలంగాణలో తిరుగుండదని బీజేపీ వ్యూహం.

అయితే బీజేపీలో చేరికపై ఆయన ఆసక్తిగా లేనట్టు తెలుస్తోంది.జీవన్ రెడ్డి గనుక కాంగ్రెస్ను వీడితే, అది కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం కాదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్పై ప్రభావం పడుతుంది. ఆయనతో పాటు వందలాది మంది ముఖ్య అనుచరులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పార్టీ వీడే అవకాశం ఉంది.

గులాబీ గూటికే

జీవన్ రెడ్డి అసహనానికి ప్రధాన కారణం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడమే. తన రాజకీయ ప్రత్యర్థిని తన అనుమతి లేకుండా, కనీసం సంప్రదించకుండా పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తారని జీవన్ రెడ్డి మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు. "దశాబ్దాలుగా పార్టీ జెండా మోసిన తనకంటే, నిన్నగాక మొన్న వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తారా?" అని ఆయన పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నిరసనగా తన నివాసం వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం, పార్టీ కార్యక్రమాలకు మొహం చాటేయడం వంటి చర్యల ద్వారా తాను 'అసంతృప్తి'తో ఉన్నాననే సంకేతాలను ఇప్పటికే అధిష్ఠానానికి పంపారు. రంజాన్ వేడుకల్లో భాగంగా జగిత్యాలలో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి జీవన్ రెడ్డి ప్రార్థనల్లో పాల్గొనడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ప్రార్థనల అనంతరం బీఆర్ఎస్ అగ్రనేతలతో ఆయన చాలా సేపు ఏకాంతంగా ముచ్చటించడం గమనార్హం. సాధారణంగా బద్ధశత్రువులుగా ఉండే నేతలు ఇంత ఆత్మీయంగా కలవడం వెనుక బలమైన రాజకీయ వ్యూహం దాగి ఉందనే చర్చ ఊపందుకుంది. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నాయకుడు ఇలా బాహాటంగా ప్రత్యర్థి పార్టీ నేతలతో కలవడం అంటే, ఆయన కాంగ్రెస్తో బంధాన్ని తెంచుకోవడానికి మానసికంగా సిద్ధమయ్యారని అర్థం.

జీవన్ రెడ్డి ఇప్పటికే తన ముఖ్య అనుచరులు, నియోజకవర్గ కేడర్తో పలు దఫాలుగా సమావేశమయ్యారు. మెజారిటీ అనుచరులు కూడా ఆయనను గౌరవించని చోట ఉండటం కంటే, సముచిత స్థానం దక్కే బీఆర్ఎస్లోకి వెళ్లడమే ఉత్తమమని సూచించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా జీవన్ రెడ్డి లాంటి మేధావి, సీనియర్ నేత పార్టీలోకి వస్తే ఉత్తర తెలంగాణలో పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లవుతుందని భావిస్తున్నారు.ఒకవేళ జీవన్ రెడ్డి బీఆర్ఎస్లో చేరితే జగిత్యాల రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోతాయి. దశాబ్దాలుగా కాంగ్రెస్కు కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో 'హస్తం' బలహీనపడటం ఖాయంగా కనిపిస్తోంది.

ఇప్పటికే సంజయ్ కుమార్ చేరికతో కాంగ్రెస్లో రెండు గ్రూపులు ఏర్పడగా, ఇప్పుడు జీవన్ రెడ్డి నిష్క్రమణ పార్టీకి దెబ్బ అవుతుంది.తన భవిష్యత్తు కార్యాచరణపై జీవన్ రెడ్డి ఇప్పటికే స్పందించారు. సముచిత గౌరవం లేని చోట ఉండలేనని, త్వరలోనే నా నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తానని చెప్పారు. తాజా పరిణామాలు ఆయన తదుపరి అడుగు గులాబీ గూటి వైపేనని స్పష్టం చేస్తున్నాయి.

# అసెంబ్లీలో వార్ వన్ సైడ్...

హైదరాబాద్, మార్చి23, తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం అసెంబ్లీ వేదికగా శరవేగంగా మారుతోంది. గత పదేళ్లుగా సభను శాసించిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్ష హోదాలో అధికార పక్షం సంధిస్తున్న విమర్శలకు ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న అగ్రెసివ్ స్ట్రాటజీ, ప్రతిపక్షనేత కేసీఆర్ సభకు గైర్హాజరు కావడం.. ఈ రెండు అంశాలు సభలో చర్చను వార్ వన్ సైడ్ మారుస్తున్నాయిప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడి పాత్ర అత్యంత కీలకం. కానీ, కీలకమైన బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ దూరంగా ఉండటం అటు పార్టీ శ్రేణుల్లో, ఇటు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీస్తోంది. కేటీఆర్, హరీష్ రావు వంటి హేమాహేమీలు ఉన్నప్పటికీ, సభను తన వాక్చాతుర్యంతో, చారిత్రక ఆధారాలతో అదుపులోకి తెచ్చుకునే కేసీఆర్ మార్క్ వ్యూహం ఇక్కడ కొరవడింది. ప్రజలు ఎన్నుకున్నా సభకు రావడం లేదనే అంశాన్ని రేవంత్ రెడ్డి ఒక అస్త్రంగా మార్చుకున్నారు. ప్రజాధనం జీతంగా తీసుకుంటూ సభకు రాకపోవడం బాధ్యతారాహిత్యం అనే విమర్శను కాంగ్రెస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాన్ని ఇరకాటంలో పెట్టడంలో సఫలీకృతం అవుతున్నారు. గతంలో బీఆర్ఎస్ నేతలు ఉపయోగించిన సాక్ష్యాధారాల వ్యూహాన్నే ఇప్పుడు రేవంత్ తిరిగి వారిపైనే ప్రయోగిస్తున్నారు. బీఆర్ఎస్ ఏదైనా ప్రజా సమస్యను లేవనెత్తినప్పుడు, రేవంత్ రెడ్డి వెంటనే గత పదేళ్లలో జరిగిన వైఫల్యాలను, శ్వేతపత్రాలను బయటపెడుతున్నారు. దీంతో చర్చ ప్రస్తుత సమస్యల నుంచి మళ్ళీ పాత ప్రభుత్వ తప్పుల వైపు మళ్లుతోంది. కేటీఆర్ వేసే ప్రశ్నలకు రేవంత్ రెడ్డి అంతే దీటుగా, తనదైన శైలిలో తెలంగాణ యాసతో విరుచుకుపడుతున్నారు. ఇది సభలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఉత్సాహాన్ని నింపుతుండగా, బీఆర్ఎస్ డిఫెన్స్లో పడిపోతోంది.సభలో బీఆర్ఎస్ గళాన్ని కేటీఆర్, హరీష్ రావు వినిపిస్తున్నప్పటికీ, వారి మధ్య సమన్వయం కంటే డిఫెన్స్ కే ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోంది. ఆరు గ్యారెంటీలపై కేటీఆర్ చేసే కొన్ని సవాళ్లు, ప్రభుత్వం వద్ద ఉన్న పాత ఫైళ్ల వల్ల తిరిగి పార్టీకే ఇబ్బందిగా మారుతున్నాయి.

హరీష్ రావు గణాంకాలతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నా, మంత్రులందరూ ఏకతాటిపైకి వచ్చి ఆయనను అడ్డుకుంటున్నారు.బీఆర్ఎస్ మళ్ళీ సభలో పట్టు సాధించాలంటే కేసీఆర్ రాక తప్పనిసరి అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధినేత సభలో ఉంటే ఎమ్మెల్యేల్లో ఉండే ధైర్యం వేరు. ప్రస్తుతం సభలో అజెండాను ప్రభుత్వం సెట్ చేస్తోంది. దాన్ని ప్రతిపక్షం వైపు తిప్పుకోవాలంటే కేసీఆర్ అనుభవం, విషయ పరిజ్ఞానం అత్యవసరం. ప్రస్తుతానికి తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి హవా స్పష్టంగా కనిపిస్తోంది. రాజకీయ యుద్ధంలో గెలవాలంటే సైన్యం మాత్రమే సరిపోదు, సేనాని కూడా రంగంలో ఉండాలి. కేసీఆర్ సభకు వస్తే తప్ప ఈ వన్ సైడ్ వార్ రసవత్తరమైన ద్వైపాక్షిక పోరుగా మారే అవకాశం లేదు.

రేవంత్ పంచ్ లు

కేసీఆర్ కు అసెంబ్లీకి రాకున్నా ఇస్తున్న జీతం కోటి.. రాక మాత్రం అంటిముట్టనట్టు" అంటూ రేవంత్ రెడ్డి సంధిస్తున్న బాణాలు గులాబీ క్యాడర్కు గుచ్చుకుంటున్నాయి. "ప్రజాధనం తీసుకుంటూ.. ప్రజల గొంతుక వినిపించరా?" అంటూ రేవంత్ వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక గులాబీ తమ్ముళ్లు నీళ్లు నములుతున్నారు. కేసీఆర్ ఉండి ఉంటే తనదైన శైలిలో 'ఏం తమ్మి.. ఏం మాట్లాడుతున్నావ్?' అని కౌంటర్ ఇచ్చేవారేమో కానీ, ఇప్పుడు ఆ లోటు స్పష్టంగా కనిపిస్తోంది.

కేటీఆర్ అస్త్రంగా ఆరు గ్యారెంటీలు ఏవి? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటుంటే.. రేవంత్ మీ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలు ఏవి? ఆ ప్రాజెక్టుల అంచనాలు ఏమయ్యాయి? అంటూ నిలదీస్తున్నారు. చర్చ ప్రజా సమస్యల మీద జరగాల్సింది పోయి, "నువ్వు ఎక్కువ తిన్నావా.. నేను ఎక్కువ తిన్నానా?" అన్న చందంగా పాత రికార్డుల దుమ్ము దులిపే కార్యక్రమంగా మారిపోయింది. కేసీఆర్ మార్క్ వ్యూహచతురత లేకపోవడంతో రేవంత్ దూకుడు ముందు కేటీఆర్ వ్యూహాలు "తేలిపోయిన అప్పడాల్లా" మారుతున్నాయని విశ్లేషకులు చెవులు కొరుక్కుంటున్నారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఏకపక్షంగా సాగిస్తున్న ఈ 'వన్ సైడ్ వార్' ఆపాలంటే, గజ్వేల్ సింహం గర్జించాల్సిందే అని పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

"సార్.. మీరు రండి సార్.. లేకపోతే రేవంత్ అన్న మాకు చుక్కలు చూపిస్తున్నాడు" అని లోలోపల మదనపడుతున్నారు.మొత్తానికి కేసీఆర్ రాకపోయేసరికి అసెంబ్లీలో బీఆర్ఎస్ పరిస్థితి "కెప్టెన్ లేని టీమ్ ఇండియా"లా తయారైంది. మరి కేసీఆర్ ఎప్పుడు ఎంట్రీ ఇస్తారు? రేవంత్ స్పీడ్కు ఎప్పుడు బ్రేక్ వేస్తారు? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!

### క్యూ నెట్ కార్యాలయాలపై దాడులు

హైదరాబాద్ మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో వందల కోట్ల రూపాయల వసూళ్లకు పాల్పడిన క్యూ నెట్ సంస్థపై సీసీఎస్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, బెంగళూరు నగరాల్లోని ఆరు చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. తాజాగా నమోదైన రెండు కేసుల ఆధారంగా ఈ దాడులు చేపట్టారు. సుమారు 20 మంది నిందితులను పోలీసులు గుర్తించారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# ఇక పారిశ్రామిక ప్రగతి పరుగులే

హైదరాబాద్, మార్చి23, రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో పరిశ్రమలు , ఐటీ శాఖలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఐటీ రంగానికి నిధులను పెంచుతూ రూ. 875 కోట్లు కేటాయించగా, పరిశ్రమల శాఖకు రూ. 3,490 కోట్లు ప్రతిపాదించింది. కేవలం హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే పరిమితం కాకుండా, నగరం చుట్టూ ఐటీని విస్తరించేలా 'గ్రిడ్'విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది.

గ్లోబల్ హబ్ గా హైదరాబాద్: దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో20% హైదరాబాద్లోనే ఉండటం విశేషం. గతేడాది కొత్తగా 70 జీసీసీలు ఇక్కడ కొలువుదీరాయి. గూగుల్ వంటి టెక్ దిగ్గజం తన 'సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్'ను ఇక్కడ నెలకొల్పడం గమనార్హం.

టీ-ఫైబర్ లక్ష్యం: ఇప్పటికే 8,888 గ్రామ పంచాయతీలు, 4,800 ప్రభుత్వ సంస్థలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించిన ప్రభుత్వం, ఈ ఏడాది చివరి నాటికి ఆ సంఖ్యను 50 వేలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఎగుమతుల జోరు: రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ. 3.13 లక్షల కోట్లకు చేరాయి. వీటి ద్వారా 9.39 లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తోంది. డేటా సెంటర్ ఆధునీకరణకు రూ. 100 కోట్లు కేటాయించారు.

పారిశ్రామిక ప్రగతి ? కొత్త హబ్లు:

కొడంగల్ ఇండస్ట్రియల్ పార్క్: పశ్చిమ తెలంగాణలోని కొడంగల్ను ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు 'మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్'ను అభివృద్ధి చేయనున్నారు. రేడియల్ రోడ్-2 సమీపంలో దీనికోసం భూములను సమీకరిస్తున్నారు.

జహీరాబాద్ స్మార్ట్ సిటీ: కేంద్ర సహకారంతో 3,245 ఎకరాల్లో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్నారు.జిల్లా కారిడార్లు: హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి రూ. 146.50 కోట్లు, గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ. 241.96 కోట్లు కేటాయించారు. హైదరాబాద్లో నిర్మిస్తున్న 'యూనిటీ మాల్' కోసం రూ. 173.16 కోట్లు ప్రతిపాదించారు.

ఎగుమతుల్లో రికార్డు వృద్ధి:

తెలంగాణ పారిశ్రామిక ఎగుమతులు గతేడాది కంటే 39.30% అద్భుత వృద్ధి సాధించి రూ. 1,61,843 కోట్లకు చేరాయి. దేశవ్యాప్త ఎగుమతుల్లో 4.37% వాటాతో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. మన రాష్ట్రం నుంచి ప్రధానంగా అమెరికా (23.64%), యూఏఈ (11.74%) దేశాలకు ఔషధాలు, ఏరోస్పేస్, ఎలక్ట్రికల్ పరికరాలు ఎగుమతి అవుతున్నాయి.

# 21 మీటర్లు దాటితే హై-రైజ్ భవనాలు

హైదరాబాద్, మార్చి23, తెలంగాణ ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌లో కీలక సవరణలు చేసింది. ఇకపై 21 మీటర్ల పైబడిన వాటినే హై-రైజ్ భవనాలుగా గుర్తిస్తారు. భారీ నిర్మాణాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూనే, రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తుల నిర్మాణానికి వెసులుబాటు కల్పించింది. సెట్‌బ్యాక్ నిబంధనలలో 10 శాతం సడలింపునిచ్చింది. పట్టణాల్లో వర్టికల్ గ్రోత్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది.తెలంగాణలో శరవేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, భవన నిర్మాణ రంగాన్ని మరింత క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగానికి నూతన జవజీవాలు పోస్తూ.. నిర్మాణ నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ జీవో 95ను విడుదల చేసింది.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పేరుతో వెలువడిన ఈ ఉత్తర్వులు.. ముఖ్యంగా హై-రైజ్ భవనాలు, టీడీఆర్ వినియోగం, అదనపు అంతస్తుల అనుమతులపై స్పష్టమైన మార్గదర్శకాలను వెలువరించాయి.ప్రభుత్వం తాజా సవరణల ప్రకారం.. భవనాల ఎత్తు విషయంలో స్పష్టతనిచ్చింది. ఇకపై 21 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నిర్మాణాలను మాత్రమే 'హై-రైజ్' భవనాలుగా పరిగణిస్తారు. అయితే, సాంకేతిక అవసరాల కోసం నిర్మించే చిమ్నీలు, కూలింగ్ టవర్లు, లిఫ్ట్ మెషిన్ రూములు, వాటర్ ట్యాంకులను ఈ ఎత్తు లెక్కలోకి తీసుకోరు. ఇది నిర్మాణదారులకు సాంకేతిక పరంగా కొంత ఉపశమనం కలిగించనుంది. బదిలీ చేయగల అభివృద్ధి హక్కుల వినియోగాన్ని ప్రభుత్వం మరింత తప్పనిసరి చేసింది. 750 నుండి 2000 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 18 నుండి 21 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణాలు చేపట్టాలంటే టీడీఆర్ వాడటం నిబంధనగా మార్చారు.10 అంతస్తులకు మించిన భవనాల్లో 10వ అంతస్తు పైబడిన విస్తీర్ణంపై 3 శాతం, అలాగే 20 అంతస్తులు దాటిన భవనాల్లో 20వ అంతస్తు పైబడిన ఏరియాపై 5 శాతం టీడీఆర్ లోడింగ్ ఉండాలి. నిర్మాణ అనుమతి సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలి, మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే లోపు అందజేయాల్సి ఉంటుంది. నగరాల్లో స్థల లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో 'వర్టికల్ గ్రోత్'ను ప్రోత్సహించేందుకు రోడ్డు వెడల్పు ఆధారంగా అదనపు అంతస్తులకు అనుమతినిచ్చారు.2000 చ.మీ కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 40 అడుగుల రోడ్డు ఉంటే 3 అదనపు అంతస్తులు, 60 అడుగుల రోడ్డు ఉంటే 4 అదనపు అంతస్తులు, 80 అడుగుల రోడ్డు ఉంటే 5 అదనపు అంతస్తుల వరకు నిర్మించుకోవచ్చు. భవనాల చుట్టూ వదిలే సెట్‌బ్యాక్ నిబంధనలలో టీడీఆర్ వినియోగం ద్వారా 10 శాతం వరకు సడలింపు పొందే అవకాశం కల్పించారు.

అయితే, భద్రతా కారణాల దృష్ట్యా భవనం చుట్టూ కనీసం 7 మీటర్ల సెట్‌బ్యాక్ ఉండాలనే నిబంధనను మాత్రం కచ్చితంగా పాటించాలి. మాస్టర్ ప్లాన్ రోడ్ల మార్పులు జరిగినప్పుడు కన్వర్షన్ ఛార్జీలు చెల్లించి, దానికి సమానమైన టీడీఆర్‌ను సమర్పించే వెసులుబాటు కూడా కల్పించారు.

# వివాదాల కౌశిక్ రెడ్డి

కరీంనగర్ మార్చి23, వివాదాలే ఆయన జోలికి వస్తున్నాయో..లేక ఆయనే ఏరి కోరి మరీ కాంటవర్సీల్లో వేలు పెడుతున్నారో తెలియదు కానీ..నిత్యం ఏదో ఒక ఇష్యూతో హడావుడి చేస్తుంటారు హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి. కాంగ్రెస్‌లో ఉన్నప్పటి నుంచి ఆయన వ్యవహారశైలి దూకుడుగా ఉంటూనే వస్తోంది. ఆ తర్వాత బీఆర్ఎస్‌లోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యాక అనవసర విషయాల జోలికి వెళ్లి పార్టీని రచ్చకీడుస్తున్నారన్న చర్చ ఉంది. గతంలో అప్పటి గవర్నర్ తమిళసై పై చేసిన వాఖ్యలు దుమారాన్ని రేపడంతో..ఆ తర్వాత నాలుక కరుచుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను బూతులు తిట్టారనే అలిగేషన్‌తో పాటు, బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై ఏవో కామెంట్స్ చేసి రచ్చకు దారితీశారు.ఆ మధ్య జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో వాగ్వాదం కేసులో అరెస్ట్ అయి..చివరకు బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. అరికెపూడి గాంధీని పరుష పదజాలంతో విమర్శించడంతో పోటాపోటీ ఫిర్యాదులకు, దాడులకు దారితీసింది. లేటెస్ట్‌గా తన నియోజకవర్గంలో సమ్మక్క సారలమ్మ జాతరలో రాద్దాంతం చేసి..రోడ్డుపై బైఠాయించి సీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు కాంట్రవర్సీ అయ్యాయి. చివరకు ఐపీఎస్‌ల సంఘం డిమాండ్‌తో సారీ చెప్పాల్సి వచ్చింది. అప్పటి నుంచి కరీంనగర్ సీపీ గౌస్ ఆలంను టార్గెట్ చేస్తూ వస్తున్నారు కౌశిక్‌రెడ్డి. ఇదంతా ఆయన చేసిన రచ్చ, రాద్దాంతం అయితే..ఇప్పుడు సొంత పార్టీ నేతలే కౌశిక్‌రెడ్డి తీరుపై తిరుగుబావుట ఎగురవేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది.కౌశిక్ రెడ్డి తీరును నిరసిస్తూ హుజురాబాద్ బీఆర్ఎస్ నేతలు రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. ద్వితీయ శ్రేణి నాయకులను పట్టించుకోకపోవడం ఒక ఎత్తు అయితే, అధినేత దగ్గర తమను కనీసం పరిచయం కూడా చేయరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌశిక్‌రెడ్డి దూకుడుతో డ్యామేజ్ అవుతుందని..జమ్మికుంట మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సీనియర్ లీడర్లపై కౌశిక్ వివక్ష చూపుతున్నారంటూ అసంతృప్త నేతలు గళం ఎత్తుతున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి తమకు అన్యాయం చేశారనేది వారి ప్రధాన ఆరోపణ. పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి పోటీ చేసిన వారికి, తనకు సాన్నిహిత్యంగా ఉండే వారికే కౌశిక్ మద్దతు తెలిపారని ఫైర్ అవుతున్నారు. హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కౌశిక్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలే కారణమని మండిపడుతోంది క్యాడర్. ఎప్పుడో ఓసారి హుజురాబాద్‌కు వచ్చి హడావిడి చేసి..ఆ తర్వాత తమను రోడ్డు మీద వదిలేసి వెళ్లిపోతారనేది కొందరు నాయకుల వాదన.వ్యక్తిగత ఎజెండాతో పాలిటిక్స్ చేస్తూ..ఏదో ఒక వివాదంలో తల దూరుస్తూ పార్టీని రచ్చకీడుస్తున్నాని కౌశిక్ వ్యతిరేకులు విమర్శిస్తున్నారు. క్యాడర్‌ను పట్టించుకోవడం లేదంటున్నారు. పొలిటికల్‌గా కౌశిక్ రెడ్డి దూకుడు పార్టీకి, ఆయనకు ఎంత మైలేజ్ తెచ్చి పెడుతుందో ఏమో గానీ..నెగిటివిటీనే ఎక్కువ అవుతుందన్న టాక్ ఉంది. బీఆర్ఎస్ ముఖ్యనేతలు కూడా కౌశిక్‌రెడ్డి తీరుపై గుసగుసలు పెట్టుకుంటున్నారట. ఆయన దూకుడు పార్టీకి ప్లస్ అవుతుందా? మైనస్ అవుతుందా? అనే దానిపై ఇంటర్నల్ డిస్కషన్ జరుగుతున్నట్లు టాక్. ఇప్పటికైనా కౌశిక్‌రెడ్డి తన తీరును మార్చుకుంటారో..ఎప్పటిలాగే దూకుడే ఎజెండాగా పెట్టుకుని వెళ్తారో చూడాలి.

## తక్షణ చర్యతో రూ.62,000 నగదు రికవరీ
## ఆటో డ్రైవర్ నిజాయితీ, పోలీస్ సిబ్బంది అప్రమత్తత




మహబూబాబ్ నగర్ ఈ నెల 21 న గద్వాల్కు చెందిన ఉమాదేవి గద్వాల్కు వెళ్లేందుకు ఆటోలో ప్రయాణించారు. పొన్నకల్ స్టేజ్ వద్ద బస్సు ఎక్కే తొందరలో ఆటో దిగిన అనంతరం, తన వద్ద ఉన్న రూ.62,000 నగదు కలిగిన బ్యాగ్ ఆటోలోనే మర్చిపోయిన విషయం గుర్తించారు. ఘటనపై వెంటనే అడ్డకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ ఎం.శ్రీనివాస్ వెంటనే స్పందించి, పీసీ 218 ఏ.రాహుల్ను దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. పీసీ రాహుల్ మండల పరిధిలోని సీసీ కెమెరాలను పరిశీలించి, ఆటో నంబర్ ౫ా 38 ు 2272ను గుర్తించి, డ్రైవర్ చంద్రకాంత్ ఖిలగానాపూర్, వనపర్తి జిల్లా గా గుర్తించారు.. పోలీసులు విచారణకు వెళ్లగా, డ్రైవర్ చంద్రకాంత్ డబ్బులు ఎవరికివ్వాలో తెలియక తన వద్ద భద్రపరచుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన నిజాయితీగా స్పందించి, బ్యాగ్తో పాటు అందులో ఉన్న రూ.62,000 నగదును పీసీ రాహుల్ కి అప్పగించారు. ఆ తరువాత పీసీ రాహుల్ ఆ మొత్తాన్ని ఎస్ఐ శ్రీనివాస్ కి అందజేయగా, 23-03-2026న అడ్డకల్ పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఉమాదేవి నగదు తిరిగి అందజేశారు

## మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్...
## కోర్టు ప్రాంగణాన్ని జల్లెడ పట్టిన పోలీసు బృందాలు



మచిలీపట్నం కోర్టులో బాంబు పెట్టినట్లు అగంతకులు జిల్లా న్యాయమూర్తికి మెయిల్ చేసారు. న్యాయమూర్తి .పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషమం తెలిసి న్యాయమూర్తులు, న్యాయవాదులు కోర్టు నుండి బయటకు వచ్చారు. కోర్టు వద్దకు చేరుకున్న పోలీస్, డాగ్ స్క్వాడ్ బృందాలు, కోర్టు ప్రాంగణాన్ని జల్లేడ పట్టారు. బాంబు బెదిరింపుతో పోలీసులు కోర్టు లోకి ఎవరిని అనుమతించలేదు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

గుంటూరు ఎడ్లపాడు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... సోమవారం ఒంగోలు నుండి వెన్నపూస లోడుతో విజయవాడ వెళుతున్న టాటా మేజిక్ వాహనం ఆగి ఉన్న లారీని ఢీ కొట్టగా డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నిద్రమత్తె కారణమని స్థానికులు తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు .పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మోదీ మోడల్ రాజకీయ శాస్త్రం



ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మనదేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన రికార్డును ప్రధాని మోదీ సొంతం చేసుకున్నారు. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును మోదీ ఆదివారంతో అధిగమించారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలను అందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ బద్దలు కొట్టారు. గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకుని అరుదైన భారత రాజకీయ వేత్తగా నిలిచారు. దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించిన రికార్డు నరేంద్రమోదీ పేరిట ఉంది. సీఎంగా సేవలు అందించే అవకాశం ఆయనకు నాలుగుసార్లు లభించింది. 2001 అక్టోబరు 7 నుంచి 2002 డిసెంబరు 22 వరకు, 2002 డిసెంబరు 22 నుంచి 2007 డిసెంబరు 22 వరకు, 2007 డిసెంబరు 23 నుంచి 2012 డిసెంబరు 20 వరకు, 2012 డిసెంబరు 20 నుంచి 2014 మే 22 వరకు నాలుగు దఫాలు ఆయన సీఎంగా వ్యవహరించారు.2014 నుంచి మోదీ వరుసగా మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా ఎన్నికయ్యారు..

గెలుపును అలవాటుగా చేసుకున్న నాయకుడు

ప్రజాస్వామ్యంలో రాజకీయ గెలుపు సాధించడమే అంతికాదని నిరూపించిన నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. అధికారాన్ని సుస్థిర పరచడం అత్యంత నైపుణ్యమని ఆయన ప్రతీసారి నిరూపిస్తూ వచ్చారు. అధికారాన్ని సంపాదించడం కంటే, దాన్ని స్థిరపరుచుకోవడంలోనే నాయకుడి అసలైన సామర్థ్యం బయటపడుతుందన్నది రాజకీయ నానుడి. ఆ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పుడు సక్సెస్ అవుతూనే.. ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురి చేస్తూ వస్తున్నారు. నరేంద్రమోదీ ప్రస్థానం ఒక నిర్మిత రాజకీయ ప్రయోగశాల. పరిస్థితులను అర్థం చేసుకోవడం, వాటిని రాజకీయంగా మల్చుకోవడంలో ఆయన్ను మించిన భారత రాజకీయ వేత్తల్లో సాటిలేరన్నది విశ్లేషకుల అభిప్రాయం. గుజరాత్‌లో అధికార బాధ్యతలు చేపట్టిన తొలి దశలోనే ఆయన తన శైలిని స్పష్టంగా ప్రకటించారు. సంక్షోభాన్ని ఎదుర్కొనే నాయకుడిగానే కాకుండా, సంక్షోభాన్ని అవకాశంగా మలిచే వ్యూహకర్తగా ముందుకొచ్చారు. పునర్నిర్మాణాన్ని పరిపాలనా చర్యగా కాకుండా, అభివృద్ధిగా మలచడం ద్వారా ఆయన ఒక కొత్త రాజకీయ వైఖరిని సృష్టించారు. ఆయన గుజరాత్‌లో సాధించి పెట్టిన అభివృద్ధి బ్రాండ్.. బీజేపీకి దేశ వ్యాప్తంగా మరెంతో కీర్తిని తెచ్చిపెట్టింది. దేశవ్యాప్తంగా "గుజరాత్ మోడల్" ప్రచారంలోకి వచ్చింది. నరేంద్రమోదీ దేశ రాజకీయాల్లోకి ప్రవేశంతోనే వైబ్రేషన్ మొదలైంది. గుజరాత్‌లో 12 ఏళ్లు సీఎంగా పనిచేసిన అనుభవం.. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన తీరు కలగలిసి 2014ఎన్నికల్లో బీజేపీకి పెద్ద ఆస్తిగా మారాయి. పాత రాజకీయాలతో విసిగిపోయిన ఓటరుకు కొత్త ఆశగా, వ్యవస్థపై అసంతృప్తి ఉన్న వర్గాలకు కొత్త అవకాశంగా తనను తాను ప్రతిష్టించుకోవడంలో మోదీ సక్సెస్ అయ్యారు. ఫలితంగానే 2014లో జరిగిన దేశ రాజకీయ మార్పునకు కారణమైంది. మోదీ రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే, అది ఒక నిరంతర రూపాంతర క్రమంలా కనిపిస్తుంది. ఒక దశలో భావోద్వేగాల ప్రతినిధిగా, మరొక దశలో అభివృద్ధి శిల్పిగా, ఇంకొక దశలో జాతీయ గర్వానికి ప్రతీకగా కనిపిస్తారు. ఈ రీ-బ్రాండింగ్ సామర్థ్యమే ఆయనను ఒక వ్యక్తి నుంచి ఒక రాజకీయ ప్రబల శక్తిగా మార్చిదని చెప్పాలి.

సాహసం.. సర్దుబాటు

? మోదీ రాజకీయ సమీకరణంమోదీ నిర్ణయాల స్వభావాన్ని గమనిస్తే, అవి తరచుగా సాహసోపేతంగా కనిపిస్తాయి. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిషేధం, అయోధ్యలో రామమందిర నిర్మాణం ఇవన్నీ భావోద్వేగాలతో ముడిపడిన, రాజకీయంగా క్లిష్టమైన అంశాలు. కానీ ఇక్కడ ఆయన ప్రత్యేకత కేవలం నిర్ణయం తీసుకోవడంలో కాదు; దాన్ని సమయోచితంగా అమలు చేయడంలో ఉంది. అదును చూసి దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆపరేషన్ సింధూరు, సర్జికల్ స్ట్రైక్ గొప్ప ఉదాహరణలు. అవసరమైతే వెనక్కి తగ్గే సమయోచిత సర్దుబాటు.. సందర్భాలను మోదీ ప్రదర్శించిన తీరు రాజకీయ నైపుణ్యతకు నిదర్శనం. రైతు చట్టాల ఉపసంహరణ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఎన్నికల్లొచ్చినప్పుడే జనంతో కలిసి పోవడం అనే దానికి మోదీ మోడల్ రాజకీయం విరుద్ధం. పార్టీ నిలదొక్కుకోలేని దక్షిణాదిలో కూడా ఆయన ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు. ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా ఫలితాలు సానుకూలంగా వస్తాయనేదానికి బీజేపీ ఈశాన్య భారతంలో సాధించిన విజయమే మంచి ఉదాహరణగా చెప్పవచ్చు. ఎన్నికలను ఒత్తిడిగా కాకుండా, అవకాశంగా మలచడం మోదీ ప్రత్యేకతగా చెప్పవచ్చు.

కమ్యూనికేషన్.. కనెక్షన్..

మోదీ విజయానికి మూలమైన మరో స్తంభం కమ్యూనికేషన్. రాజకీయాల్లో సందేశం ఎంత ముఖ్యమో, దాన్ని ఎలా చేరవేయాలో తెలిసి ఉండటం అంతకంటే ముఖ్యం. ఈ రెండింటినీ సమన్వయం చేయడంలో ఆయన చూపిన నైపుణ్యం ప్రత్యేకంగా నిలుస్తుంది. సోషల్ మీడియాను ఆయుధంగా మలచుకోవడం, ప్రత్యక్షంగా ప్రజలతో సంభాషించడం వంటి వ్యూహాలు..అనుసంధాన వ్యవస్థలు మోదీని జనంతో ఇంటారాక్ట్ చేసేలా చేశాయి. ప్రజల్లో "మనవాడే" మన మోదీ అనే అనే భావనను కలిగించాయి.ఈ బంధం పార్టీ మద్దతుదారులతోనే కాక.. విభిన్న అభిప్రాయాలున్న వర్గాల్లో కూడా ఆయనపై సానుకూలత ఉండటానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యువతను ఆకర్షించడం కూడా ఈ కమ్యూనికేషన్ వ్యూహంలో భాగమే. పాత రాజకీయ ఇమేజ్‌ను పక్కనబెట్టి, డిజిటల్ యుగానికి సరిపోయే నాయకుడిగా తనను ప్రతిష్ఠించడం ద్వారా ఆయన కొత్త ఓటర్ బేస్‌ను నిర్మించుకున్నారు. మోదీ రాజకీయ శైలిని గమనిస్తే "పరిస్థితులను అనుసరించడం కాదు, పరిస్థితులను ప్రభావితం చేయడం".అనేది సుస్పష్టమవుతుంది. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగడం అనేది యాదృచ్ఛికం ఫలితాల్లో సానుకూలత వ్యవహారం కాదు. మోదీ స్టైల్‌ను గమనిస్తే పక్కా ప్రణాళిక.. అదే స్థాయిలో రాజకీయ నిర్వహణ ఉండటమని అర్థమవుతుంది. పార్టీ నిర్మాణాన్ని విస్తరించడం, కొత్త వర్గాలను చేర్చుకోవడం, సంప్రదాయ రాజకీయ పరిమితులను అధిగమించడం ఇవన్నీ ఆయన నాయకత్వంలో కనిపించే అంశాలు. ఒక్క విజయంతో సంతృప్తి చెందకుండా, విజయాన్ని అలవాటుగా మార్చుకోవడం అదే ఆయన రాజకీయ తత్వం. గెలవడం కాదు, గెలుపును పునరావృతం చేయడం ముఖ్యం అన్నది మోదీ మోడల్ పొలిటికల్ థియరీని గమనిస్తే అర్థమవుతుంది. మోదీ ప్రస్థానం ఒక సాధారణ రాజకీయ ప్రయాణం కాదు.. అది ఆధునిక భారత రాజకీయాల్లో ఒక నమూనాగా నిలిచిపోతుంది.

## పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ఆదుకుంటాం...
## ప్రతి సెంటు భూమికి నష్టపరిహారం చెల్లిస్తాం : మంత్రి ఆనం



ఆత్మకూరు అనంతసాగరం మండలంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు.. గుడిగుంట గ్రామంలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన వరి పంటను రైతులు, అధికారులతో కలిసి పరిశీలించారు.. చేతికి వచ్చిన పంట వడగండ్ల వానకు పూర్తిగా నష్టపోయామని, తమను మీరే ఆదుకోవాలంటూ మంత్రి ఎదుట తమ గోడు వెళ్ళబోసుకున్న అన్నదాతలు... ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని రైతులను ఓదార్చిన మంత్రి ఆనం, రెండురోజుల్లో ఎన్యుమరేషన్ పూర్తి చేసి నివేదిక పంపించాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింద అన్నారు.

? వడగండ్ల వానకు అనంతసాగరం, మర్రిపాడు, రాపూరు, కలువాయి మండలాల్లో సుమారు 1200 హెక్టార్లలో వరి, పత్తి, పొగాకు పంటలు దెబ్బతిన్నాయి... ఎక్కువగా వరి పంటకు నష్టం వాటిల్లి సుమారు 1000 మందికి పైగా రైతులు నష్టపోయార అన్నారు ? ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడుతో పంట నష్టం పై చర్చించాం... వారు రైతులను ఆదుకునేందుకు సానుకూలంగా స్పందించార అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడొద్దు... మీ కష్టానికి తప్పకుండా న్యాయం చేస్తాం... త్వరలోనే నష్టపరిహారాన్ని అందిస్తామని అన్నారు.

# శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డికి సీఎం చంద్రబాబు నివాళులు



అమరావతి సామాజిక విప్లవ నాయకులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు అయనకు ఘన నివాళులర్పించారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతి వెలిగించిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి. ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని అయన అన్నారు. . దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారు. 'చదువుతోనే సాధికారత' అనే సత్యాన్ని, విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధీశాలి శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి. ఈ జయంతి వేడుకల వేళ ఆయనను స్మరించుకుని, స్ఫూర్తి పొందుదామని అయన అన్నారు.

# హుండీ లో నగదు,ఆభరణాలు స్వాహా పై ప్రారంభమైన విచారణ.కృష్ణా

యనమలకుదురు శివాలయంలో జరిగిన హుండీ లో నగదు,ఆభరణాలు స్వాహా పై విచారణ ప్రారంభించారు. ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అధికారులు ఆలయ ఉద్యోగులు, అర్చకులను విచారించారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకొని పరిశీలించారు.

అసిస్టెంట్ కమిషనర్ లలిత క మాట్లాడుతూ శివాలయంలో నగదు చోరీ, అవకతవకల పై విచారణ చేస్తున్నాం. 15 రోజుల్లో విచారణ పూర్తిచేసి కమిషనర్ కి నివేదిక అందజేస్తాం. గత ఐదు సంవత్సరాల రికార్డులను పరిశీలిస్తామని వెల్లడించారు.



# విశాఖలో మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ 84వ రోజు వినతిపత్రాల స్వీకరణ

విశాఖపట్నం: రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ టీడీపీ కార్యాలయంలో 84వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. విశాఖ పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున వచ్చి వినతిపత్రాలు అందజేశారు. తమకు వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ఆంధ్రా యూనివర్సిటీ మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులు కోరారు. ఇటీవల విడుదల చేసిన జాబ్ కేలండర్ లో విద్యుత్ శాఖ ఏఈఈ , జెఎల్ఎం పోస్టులను కూడా కలిపి నోటిఫికేషన్ ఇవ్వాలని పలువురు అభ్యర్థులు విన్నవించారు. కొత్తగా ప్రారంభించబోయే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో తమ సేవలను ఉపయోగించు కోవాలని విశాఖ ఎయిర్ పోర్టు పోర్టర్లు వినతిపత్రం సమర్పించారు



# బడ్జెట్‌పై భారీ నిరసన ర్యాలీ జయశంకర్ భూపాలపల్లి



తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, ల్లా, మండల నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్‌పై భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం అంబేద్కర్ కూడలిలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో 136 బీసీ కులాలు ఉండగా, సుమారు 65% జనాభా ఉన్న బీసీల కోసం కేవలం రూ. 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయమని విమర్శించారు.బీసీల జనాభా శాతాన్ని అనుసరించి కనీసం 51% బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం కేవలం అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు.ఆరోగ్య శాఖకు 4.1%, విద్యా శాఖకు 8.1% మాత్రమే కేటాయించడం దురదృష్టకరమని, ఈ రెండు రంగాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను, ప్రస్తుతం లక్షల కోట్ల అప్పులతో నడిపిస్తూ వడ్డీల రూపంలో భారీ భారం మోపుతున్నారని విమర్శించారు. ఉద్యోగులు, పెన్షనర్ల జీతాలు చెల్లించడానికే పెద్ద మొత్తంలో నిధులు ఖర్చవుతున్నాయని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి కేటాయించిన నిధులు కూడా పూర్తిగా ఖర్చు చేయకుండా, కేవలం లెక్కల పరంగా మాత్రమే చూపిస్తూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదని, 16 మంది మంత్రుల్లో కేవలం ముగ్గురు మాత్రమే బీసీ వర్గానికి చెందినవారని పేర్కొన్నారు. అదే సమయంలో తక్కువ శాతం ఉన్న వర్గాలకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వడం అన్యాయమని అన్నారు.తెలంగాణలో సంపద సృష్టించేది బీసీలేనని, కానీ అధికారంలో మాత్రం వారికి తగిన భాగస్వామ్యం ఇవ్వడం లేదని విమర్శించారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. 2028లో టిఆర్పి పార్టీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యం, సత్వర న్యాయం ప్రధాన అజెండాగా తీసుకుని, ప్రతి వర్గానికి వారి హక్కు మేర బడ్జెట్ కేటాయిస్తామని తెలిపారు.అలాగే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని, ప్రతి సంవత్సరం కనీసం రూ. 20,000 కోట్లు బీసీల అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, రేగొండ మండల మహిళా అధ్యక్షురాలు అనిత, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బండి సునీల్, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గండు కరుణాకర్, జిల్లా కోఆర్డినేటర్ మామిడి శ్రీకాంత్, జిల్లా కోశాధికారి జిలకర శ్రీను, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్, జిల్లా నాయకులు మడే సంతోష్, ఇనుగాల ప్రణీత్, లక్ష్మణ్ అల్లం రామ్ చరణ్ కృష్ణ మనోహర్ రావు, మేనం సంతోష్, మడే సతీష్, భువనగిరి రాజేష్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీ పుల్లయ్య ఫౌండేషన్ ప్రారంభం

హైదరాబాద్ మనకు వచ్చిన సంపాదనలో ఎంతోకొంత సమాజానికి ఖర్చు చేయాలన్న సంకల్పంతో కేసి పుల్లయ్య ఫౌండేషన్ స్థాపించడం గొప్ప విషయమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు . అతి తక్కువ కాలంలోనే ఈ ఫౌండేషన్ సేవలు అన్ని ప్రాంతాలకు విస్తరించడం శుభ పరిణామం అన్నారు. కేసి పుల్లయ్య ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ దోమలగూడలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా , ఫౌండేషన్ ట్రస్టీలు పాల్గొని వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో వివిధ సేవలు అందించిన ప్రముఖులను మంత్రి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కేసీ పుల్లయ్య స్థాపించిన ఫౌండేషన్ను నిరంతరం కొనసాగిస్తూ తండ్రి ఆశయాలను నెరవేరుస్తున్న ఆయన కుమారులు కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి అభినందించారు. కేసీ పుల్లయ్య ఫౌండేషన్ ట్రస్టీ అనిల్ కుమార్ మాట్లాడుతూ కెసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఐదు శాఖలు ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హెచ్ఐవి బాధితులకు , న్యూట్రిషన్ ఫుడ్, నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించి ఉపాధి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



గుంటూరు నగరంలోని పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నేతాజీ నగర్ ప్రాంతంలో, ఈరోజు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఆపరేషన్‌లో వెస్ట్ సబ్ డివిజన్ సిబ్బందితో పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఆఈ) సిబ్బంది పాల్గొన్నారు. ఆపరేషన్ ప్రారంభానికి ముందు డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు సిబ్బందికి తగిన సూచనలు, విధులపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో బాగంగా నేతాజీ నగర్ లోనీ అనుమానిత మరియు పాత నేరస్తుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగి ఉన్న వారి యొక్క వివరాలు తెలుసుకుని, దైనందిన జీవితంలో చేస్తున్న పనులను, వారి నడవడికను తెలుసుకుని, భవిష్యత్తులో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదనీ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ తనిఖీలో× సరైన ధ్రువపత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.× గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జాయి కేసుల్లో సంబంధిత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు, అద్దెకు నివసిస్తున్న వారి వివరాలు సేకరించారు.× ఇళ్లలో అద్దెకు ఉండే వారి ధ్రువపత్రాలు, ఆధార్, ఐడెంటిటీ వివరాలు తనిఖీ చేశారు.× పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు.

డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనే లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని, గంజాయి రవాణా, నిల్వ, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరిగా తమ వాహన ధ్రువపత్రాలు వెంట తీసుకెళ్లాలని, సరైన పత్రాలు చూపించిన వారికి వాహనాలు తిరిగి అప్పగిస్తామని తెలిపారు. పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, విక్రయం మరియు సరఫరా సమాజానికి హానికరమని, దీనిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# బిజెపి శ్రేణుల అసెంబ్లీ ముట్టడి

### కాంగ్రెస్ పాలనా వైఫల్యాలకు నిరసనగా అసెంబ్లీ ముట్టడి
### గెరిల్లా వ్యూహాన్ని అమలు చేసిన బిజెపి శ్రేణులు
### నలువైపుల నుంచి దూసుకొచ్చి అసెంబ్లీ గేట్ తాకిన నిరసనలు



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని బిజెపి శ్రేణులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అసెంబ్లీ రెండో గేటు ఎక్కే ప్రయత్నం చేశారు...అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ... బిజెపి శ్రేణుల నిరసనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసాయి. గెరిల్లా వ్యూహాన్ని అమలు చేసిన బిజెపి శ్రేణులు, కార్యకర్తలు, నలువైపుల నుంచి దూసుకొచ్చి అసెంబ్లీ ముట్టడికి యత్నించారు.... పాలనలో ఘోర వైఫల్యం చెందిన రేవంత్ సర్కార్ను రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా దించుతామని బిజెపి మహిళా నాయకులు ఆ పార్టీ సీనియర్ నేతలు చెప్పారు

# మినీ సరస్ ఫెయిర్ 2026 సందర్భంగా భరోసా కేంద్రం అవగాహన స్టాల్ ప్రారంభం

మహబూబ్ నగర్ పట్టణంలోని శిల్పారామంలో డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినీ సరస్ ఫెయిర్లో గ్రామీణ స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన చేనేత, హస్తకళ మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ ఫెయిర్కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, మహబూబ్నగర్ జిల్లా పోలీసుల తరపున మహిళలు మరియు బాలబాలికల భద్రత కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసారు. ఈ స్టాల్ను మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత ప్రారంభించారుఏ. ఈ సందర్భంగా భరోసా కేంద్రం ద్వారా అందించే సేవలు మరియు లాభాలను ప్రజలకు వివరించారు: మహిళలు, బాలబాలికలపై జరిగే హింస, వేధింపులు, దౌర్జన్యాలకు గురైన బాధితులకు సురక్షిత వాతావరణంలో సహాయం కౌన్సిలింగ్ సేవలు ద్వారా మానసిక ధైర్యం కల్పించడం, అవసరమైనప్పుడు న్యాయ సహాయం మరియు కేసులపై మార్గదర్శకం, మెడికల్ సపోర్ట్ మరియు ఇతర అత్యవసర సేవలు, బాధితులకు సంబంధించిన ఫిర్యాదులను వేగంగా స్వీకరించి, సంబంధిత విభాగాలతో సమన్వయం చేయడం, కుటుంబ వివాదాల పరిష్కారం కోసం సమాధానపూర్వక చర్చలు, భరోసా కేంద్రం సభ్యులు స్టాల్ను సందర్శిస్తున్న ప్రజలకు ఈ సేవలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సమస్యలు వచ్చినా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఆూఖ వెంకటేశ్వర్లు, ఆఅఖీః ఆూఖ రమణా రెడ్డి, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా ఇంచార్జి చీూఎ అరుణ, భరోసా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు-- చలో హైదరాబాద్

## ప్రభుత్వ వివక్షకు నిరసనగా...

## 25 న జర్నలిస్టుల చలో హైదరాబాద్

## జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 23 (ప్రజాబలం)** ఖమ్మం ప్రభుత్వ వివక్షకు నిరసనగా... 25 వ తేదీన జర్నలిస్టుల చలో హైదరాబాద్ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు పిలుపు: మామిడి సోమయ్య, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడుఈ నెల 25 వ తేదీన ఉదయం 11:00 గంటలకు



రాష్ట్రవ్యాప్తంగా 'చలో హైదరాబాద్---ఐడపీఆర్ ఆఫీస్' నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యం, వివక్షాపూరిత వైఖరికి నిరసనగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో పాత్రికేయ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల చూపుతున్న తీవ్ర వివక్షకు ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టమైన సాక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. బడ్జెట్‌లో పాత్రికేయుల సంక్షేమం గురించి, వారి శ్రేయస్సు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దిగ్భ్రాంతికరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, పాత్రికేయులకు కనీస కొత్త అక్రిడిటేషన్ కార్డులు లేదా ఆరోగ్య కార్డులు కూడా జారీ చేయడంలో విఫలమైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాత్రికేయులకు గృహ స్థలాల కేటాయింపుపై అసలు చర్చ జరగడం లేదని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఈ స్థలాలను అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీకి ఇంకా పాలక మండలిని ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన విమర్శించారు. అనేక ఇతర రాష్ట్రాల్లో పదవీ విరమణ చేసిన పాత్రికేయులు పింఛన్లు పొందుతుండగా అది చూసి కూడా మన పాలకులు మన రాష్ట్రంలో ఉన్న విలేకరులపై చవితి తల్లి ప్రేమ కురిపిస్తున్నారు

# రాజకీయ పార్టీలతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి సమావేశం

## ప్రతి పోలింగ్ కేంద్రానికి బీఎల్‌ఏల నియామకం చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి



హైదరాబాద్, 23 మార్చి 2026:ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR) నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో ముందస్తు చర్యలపై హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కమిషనర్ (ఎలక్షన్) కె. చంద్రకళ తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ , హైదరాబాద్ డీఈఓ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ, నగరంలోని మొత్తం 4062 పోలింగ్ కేంద్రాలకు తప్పనిసరిగా బూత్ లెవల్ ఏజెంట్లు (BLAs)ను ఈ నెల 30వ తేదీ లోపు నియమించాలని రాజకీయ పార్టీలను కోరారు.



బీఎల్‌ఏలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరించాలని, ఓటర్లను చైతన్యపరిచే దిశగా ఫీల్డ్ స్థాయి కార్యకర్తలను వినియోగించాలని సూచించారు. ఓటర్ల తొలగింపులపై రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్యక్తం చేసిన సందేహాలకు స్పందించిన కమిషనర్, మరణించిన ఓటర్లు మరియు డూప్లికేట్ నమోదులను నిర్దిష్ట విధి విధానాల ప్రకారం మాత్రమే తొలగిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం (ECI) మార్గదర్శకాలు, విధి విధానాలును కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సవరణ ప్రక్రియ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని డీఈఓ కోరారు.

బహుజన్ సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, సీపీఐ(ఎం), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ, ఎంఐఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, భారత్ రాష్ట్ర సమితి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

# దేశ భక్తుల బలిదానాలను మరువకూడదు సాబీర్ పాషా



కొత్తగూడెం దేశంకోసం, సమసమాజ స్థాపనకు అమరులైన విప్లవ వీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, వారి బలిదానాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్'ల 95వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ వీరుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ బ్రిటిష్ నిరంకుశ పాలనపై ఎదిరించి పోరాడి, అతి చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ త్రయం ధైర్యసాహసాలు నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కేవలం బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడమే కాకుండా, సమాజంలో దోపిడీ లేని, సమానత్వంతో కూడిన వ్యవస్థను నిర్మించాలని వారు కలలు కన్నారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల ఆశయాల కోసం నిరంతరం పోరాడటమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. నేటి పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నారని, దీనికి వ్యతిరేకంగా విప్లవ వీరుల స్ఫూర్తితో పోరాటాలు సాగించాలన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, అప్పుడే వారి త్యాగాలకు సార్థకత చేకూరుతుందని తెలిపారు. దేశభక్తి అనేది కేవలం మాటలకే పరిమితం కాకుండా, పేద అణగారిన వర్గాల సంక్షేమం కోసం పని చేయడంలోనే ఉందని అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రక త్యాగాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పోరాట పంథాలో పయనించి దేశాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త విప్లవ వీరుల బాటలో పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, వి మల్లికార్జున్, గోనె మని, నాయకులు మాతంగి లింగయ్య, లక్ష్మీ నారాయణ, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట వరుణ్ మోటార్స్ వద్ద "వాహన్" పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ బేగంపేట వరుణ్ మోటార్స్ వద్ద "వాహన్" పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించారు. .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. వాహన్ పోర్టల్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందిఇది తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం.ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తరువాత రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చాందేశంలో అన్ని రాష్ట్రాలు వాహన్ సారథి లో ఉండేవి గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం సారథి లో చేరాం.వాహన్ లో చేరాంవాహన్ ద్వారా సోమవారం నుండి రెండవ వాహన కొనుగోలు చేసే వారికి 2 శాతం అదనపు టాక్స్ రద్దు చేయడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా 15 చెక్కు పోస్టులు ఎత్తివేశాంవాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం.రవాణా శాఖ ఈవి పాలసీ,స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాంషో రూమ్ లలో పారదర్శకంగా వాహనాల రిజిస్టేషన్ అయ్యేలా చేశాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రవాణా శాఖ చేస్తున్న సంస్కరణలు, రోడ్ సేఫ్టీ పై కేంద్రంలోనే తెలంగాణ ను గడ్కరీ గారు అభినందించారు.ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు తెలంగాణ బ్రాండ్ గా మారుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణా శాఖ ఈ డిజిటల్ మార్పును ముందుకు తీసుకెళ్తోంది.మన రాష్ట్రంలో రోజుకు సుమారు 1,500 వాహనాలు కొత్తగా రోడ్లపైకి వస్తున్నాయిఇలాంటి భారీ సంఖ్యలో వాహనాల సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం.ఈ అవసరాన్ని తీర్చడానికి వాహన్ పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుంది.ఈ పోర్టల్ ద్వారా వాహనాలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే జాతీయ డేటాబేస్‌లో సమీకరించబడతాయిదీని వల్ల సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయి. వాహన రిజిస్ట్రేషన్, ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్, పన్నుల చెల్లింపు వంటి సేవలు ఇప్పుడు ప్రజలకు సులభంగా అందుబాటులోకి వస్తాయి ప్రభుత్వం ప్రజలకు ఆర్థికంగా కూడా ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. సోమవారం నుండి రెండవ మరియు తదుపరి వ్యక్తిగత వాహనాలపై ఉన్న అదనపు 2% జీవితకాల పన్నును రద్దు చేస్తున్నాముఇది ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుంది.వాహన్ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన డేటా లభించి, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, మరియు భవిష్యత్ ప్రణాళికల్లో మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.డిజిటల్ తెలంగాణ నిర్మాణంలో మనమందరం కలిసి ముందుకు సాగుదాంగతంలో వాహనాల రిజిస్ట్రేషన్ రవాణా శాఖ కార్యాలయాల్లో జరిగేది దానిపై సంస్కరణలు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసిన షో రూమ్ లలోనే వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతుంది.ప్రభుత్వ వాహనాలు కొనుగోలు చేసే వాటికి ఈవి వాహనాలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిహైదరాబాద్ లో అన్ని డీజిల్ ఆటో లు రేటిరోఫిట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.మేము పారదర్శకంగా సమర్థవంతంగా వాహనదారులకు,డీలర్ల తో కోఆర్డినేట్ చేస్తూ సౌకర్యాలు కల్పిస్తున్నాం2016 లో ప్రారంభమైన ఈ వాహన సారథి లో మనం సోమవారం చేరాం.గత 10 సంవత్సరాలుగా తెలంగాణ చేరలేదు గత సంవత్సరం నిర్ణయం తీసుకొని సారథి లో చేరి వాహన్ లో చేరాం.వాహనాలకు సంబంధించిన డేటా ఆన్లైన్ లో ఉంటుంది తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా ఉంటుంది.ప్రభుత్వం తెస్తున్న పాలసీ లో భాగస్వామ్యం కావాలిఈవీ డీలర్లను ప్రభుత్వం కోరుతుంది కంజిమర్లు మీ దగ్గరకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునేలా చేశాం.కన్స్యూమర్ కి ఇబ్బందులు లేకుండా చూడాలి పారదర్శకంగా సమర్థవంతంగా చేయాలి వారికి త్వర తర్వగా పూర్తయ్యేలా చేయాలి.రోడ్ సేఫ్టీ లో జ్యూరీ భాగస్వామి కావాలి మీరు వాహనాలు అమ్మినప్పుడు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించేలా కొనుగోలు చేసిన వారికి హెల్మెట్ లు ఇవ్వడం కాలుష్యాన్ని తగ్గించేలా వాహనాన్ని కొనుగోలు చేసిన వారికి ఒక మొక్కను అందించాలి.ఈ అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలిఏటీఎస్ లు ఏర్పాటు చేస్తున్నాం రవాణా శాఖ కు కొత్త లోగో తెచ్చాం.రవాణా శాఖ తెస్తున్న సంస్కరణలు పై ప్రజలు సంతోషంగా ఉన్నారురవాణా శాఖ లో 100 శాతం ఆన్లైన్ లో సేవలు కొనసాగిస్తున్నాం.తెలంగాణ రావడానికి కారకులు ఆర్టీసీ ఉద్యోగులురవాణా శాఖ ఆర్టీసీ ఉద్యోగులకు కుటుంబ పెద్దగా ఉంటా.ప్రభుత్వ పరిధిలో రెండు అంశాలున్నాయివిలీనం గుర్తింపు సంఘాలు అంశం ప్రభుత్వం పరిధిలో ఉంద మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్ , శివలింగయ్య, ఎన్ఐసి ప్రతినిధి జగదీప్ , వరుణ్ మోటార్స్ అధినేత వరుణ్, డిటిసి లు ఇతర రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ అమలు, ఆర్థిక బకాయిల సాధన కోసం పోరు తీవ్రతరం

## -మార్చి 24న తాలూకా కేంద్రాలలో రిలే దీక్షలు.

## -యుటిఎఫ్ కడప జిల్లా శాఖ



బద్వేలు 12వ పిఆర్సీ అమలు, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెండింగ్ డిఏల విడుదల, సిపిఎస్ రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి-3.0 పేరుతో పోరాటం తీవ్రతరం చేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు హెచ్చరించారు. ఆదివారం ఉదయం కడప లోని యూటీఎఫ్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు కావస్తున్నా పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనపరుస్తున్నదన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ఆర్భాటంగా హామీలిచ్చిన కూటమి పెద్దలు, వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం కావస్తున్నా చైర్మన్ ను నియమించకుండా తాత్సారం చేయడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి, ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసగిస్తే, కూటమి ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తున్నదని ఆరోపించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలను ఆరు నెలల్లోగా చెల్లిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 9 వేల కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా ఉద్యోగులకు చెల్లించాల్సిన 30 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. డిఏ లు సకాలంలో చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో గగ్గోలు పెట్టిన కూటమి పెద్దలు మూడు డిఏ లను చెల్లించకుండా కాలయాపన చేయడం ఏంటని వారు నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ రెండేళ్ల కాలంలో ఒకే ఒక్క డిఏ చెల్లింపు తప్ప ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం చేకూర్చలేదన్నారు. సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలుపై కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పదేపదే గొప్పగా ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండేళ్లు వేచి చూశామని, ప్రభుత్వ విధానంలో మార్పు రాకపోతే ఇక పోరాటం తప్పదని వారు హెచ్చరించారు. ఇప్పటికే రణభేరి 1.0, రణభేరి 2.0 పేర్లతో పోరాటాలు చేపట్టామని, అయినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడం తగదన్నారు. ఉద్యోగుల సైతం ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని పాలకులు గుర్తెరగాలన్నారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం, ఆర్థిక బకాయిల చెల్లింపులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి 12వ పిఆర్సీ ని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని, ఆర్థిక బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి, నిర్ణీత గడువులోగా చెల్లించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయడంతో పాటు, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మార్చి 24వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా తాలూకా కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నామని, ఏప్రిల్ 1, 2 తేదీలలో జిల్లా కేంద్రాలలో ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్ర కేంద్రంలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్టు వారు వివరించారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే ఏప్రిల్ 28వ తేదీ "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని నిర్వహించి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. యుటిఎఫ్ చేపట్టిన రణభేరి పోరాట కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, ఎ.డి.దేవ దత్తం, ఎ.వీరనారాయణ, సి.సుదర్శన్, జె.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్. రాజగురు. సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా SFI. మరియు DYFI. కలసి నిర్వహించిన రక్తదాన శిబిరం




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 23** ఏటూరు నాగారం సామాజిక వైద్యశాల బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన

ాూఖా మనన్ భట్ . సిఐ ఏ. శ్రీనివాస్ . Si. మహేష్ .మరియు ఖుఖీ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య స్వతంత్ర వీరుల 95వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినారు.

స్వతంత్ర సమరయోధుల భగత్ సింగ్ సుఖదేవ్ రాజు గురు ల వారి త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేమని వారి త్యాగాలను కొనియాడుతూ వారు దేశం కోసం వారి ప్రాణాలు త్యాగం చేశారు వారి గుర్తుగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి రక్తహీనత బాధితుల ప్రాణాలను కాపాడండి అంటూ క్యాంపు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సభ్యులందరినీ అభినందించారు



ఈ కార్యక్రమం లొ సిపిఎం సీనియర్ నాయకులు నర్రా శివప్రసాద్. SFI జిల్లా కార్యదర్శి రవి. జిల్లా ఉపాధక్షులు బాలు.వంశీ. విజయ్. లాజర్. గణేష్. రమేష్. ధనుష్. సాయి చరణ్. తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటు మందు వికటించడంతో ఎంజీఎం కు తరలించిన వైద్యులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** మార్చి 23 మలుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు గ్రామ పంచాయతీకి చెందిన సింగ లక్ష్మీనారాయణ 38 సంవత్సరాలు నిన్న మొక్కజొన్న బాండ్ కంకి ని కొయ్యడానికి కూలికి వెళ్లాడు

మధ్యాహ్నం ఒంటిగంటకు పాము కాలికి కాటు వేయడం తో అతనిని వాజేడు లో పాము మందు పోయించి ఈరోజు ఉదయం ఇంటి వద్ద పిడ్స్ రావడంతో ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు వైద్యులు పాముకాటు బాధితుని పరీక్షించి పరీక్షలు నిర్వహించారు ఇతనికి విషం ఒంటిలోకి ఎక్కిందని ఇతనిని త్వరగా పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు తెలిపి ఎంజీఎం కు తరలించారు

## ఏపీ తెలంగాణలో జిల్లా కోర్టులలో బాంబు బెదిరింపు కాల్స్ జాగిలాలతో బాంబుల వెతికివేత



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 23**

ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి 163 కు రోడ్డు ప్రక్కన ఉన్న జిల్లా

కోర్టులో బాంబు పెట్టినట్టు ఆగంతకుడు న్యాయవాది మొబైల్ కు మెయిల్ చేయడంతో

పోలీసులకు సమాచారమిచ్చిన కోర్టు సిబ్బంది

కోర్టుతోపాటు పరిసరాలను తనిఖీ చేస్తున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్

లాయర్లు, ఉద్యోగులు, కక్షిదారులను బయటకు పంపిన పోలీసులు

ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయంధన లో ములుగు జిల్లా వాసులు కోర్టు చుట్టుపక్కల ప్రాంతాన్ని పోలీసుల ఆ ధీనంలోకి తీసుకున్న ఎస్పీ ఈ సమాచారం ఆకతాయిలు చేశారని అనుమానంలో పోలీసులు

## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయ్యండి ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య పిలుపు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 23 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దళిత సంఘాల నాయకులు జోగిపేట పట్టణం మార్కెట్ యార్డ్ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య, అలాగే మొగులయ్య, మాట్లాడుతు, ఏప్రిల్ నెలలో వరుసగా వచ్చే మహనీయులు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సామాజికవేత్త జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఆందోల్ నియోజకవర్గంలోని దళిత సంఘాలు,మహనీయుల అభిమాన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే బాబూ జగ్జీవన్ రాం, అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించి (మంగళవారం ) అనగా 24/03/2026 నాడు జోగిపేటలో, ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు, ఈ సన్నాహక సమావేశానికి మండలంలో ఉన్న అన్ని వర్గాల నాయకులు, హాజరై తమ,తమ అభిప్రాయాలు, సలహాలు,సూచనలు అందించాలని కోరారు, ఎట్టి పరిస్థితుల్లో మహనీయుల జయంతి వేడుకలను జయప్రదం చేసేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు, ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య,పి మొగులయ్య,ఎ,శంకరయ్య, దాసరి దుర్గయ్య, సంటెనోళ్ళ సంజీవయ్య, మన్నే పరిపూర్ణ, బేగరి నర్సిములు, మన్సాన్పల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహాణను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 23:**సోమవారం శామీర్ పేట్ మండలంలోని హాకీంపేట్ లోని తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల నిర్వహాణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్ష వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా విద్యా శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు ఉన్నారని, అందులో గైరుహాజరు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి, శామీర్ పేట్ మండల తహాసీల్దారు సుచరిత, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టరు మను చౌదరి



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 23:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతిలతో కలిసి అదనపు కలెక్టరు (163) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (58) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలి: కాంగ్రెస్ నాయకులుచిటమట రఘు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 23** ఏటూరు నాగారం సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ప్రముఖ నాయకులు చటమట రఘు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ యువ జీవితాలను త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తిని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా వీరు చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, వారి త్యాగాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలి దేశానికి స్వేచ్ఛను అందించడంలో వారు చూపిన ధైర్యసాహసాలు ఆదర్శంగా నిలవాలని అన్నారు., సమాజంలో ఉన్న అన్యాయాలు, రుగ్మతలు, సమస్యలపై పోరాడే ధైర్యం కలిగి ఉండాలని సూచించారు. పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు వీణ ఆయుబ్ ఖాన్, స్టేట్ RTA డైరెక్టర్ వసంత శ్రీనివాస్,మండల పార్టీ నాయకులు గంపల శివకుమార్ శాపల్లీ గ్రామ కమిటి అధ్యక్షుడు కుక్కల రామయ్య తదితరులు పాల్గొన్నారు

## బందర్ కోర్టుకు బాంబు బెదిరింపు

మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు కలకలం సృష్టించింది. తెలుగు రాష్ట్రాల్లో పలు కోర్టులకు గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలోనే మచిలీపట్నం జిల్లా కోర్టుతోపాటు మరికొన్ని కోర్టులకు కూడా ఇటువంటి హెచ్చరికలు అందినట్టు సమాచారం . సమాచారం అందిన వెంటనే అప్రమతమైన పోలీసులు, బాంబు స్క్వాడ్, మరియు డాగ్ స్పాట్స్ బృందాలతో కోర్టు ఆవరణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంటల తరబడి జరిగిన సోదాల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో అధికారులు ఈ బెదిరింపులు ఉత్తుత్తిదే అని తేల్చారు..

# గిరివాణికి ఫిర్యాదుల వెల్లువ.

**అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.**

**భూ వివాదాల పరిష్కారం కోసం**

**ఎస్ డి సి కోర్టు నిర్వహణ.**

**జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 23**సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.

గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 130, ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



గిరిజనులు ప్రధానంగా తమ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, కొత్త బోర్వెల్‌ల ఏర్పాటు, వ్యవసాయ భూముల్లో బోర్ వెల్స్ ఏర్పాటు వంటి పలు అంశాలపై తమ అర్జీలను సమర్పించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

భూ సమస్యలు ఎల్టిఆర్ కేసుల పురోగతి అభ్యంతరాలపై ప్రజల నుండి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని వాటిని సమగ్రంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రత్యేకంగా భూ వివాదాల పరిష్కారం కోసం ఎస్‌డిసి కోర్టును వారానికి నాలుగు రోజులు మంగళ, బుధ, గురు, శుక్రవారాలు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఏర్పాటు చేయడం జరుతుందని తెలిపారు.

ప్రజలు కోరిన మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉపాధి హామీ పథకం నిధులు, ఇతర నిధులను ఉపయోగిస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐటిడిఎ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, ఎస్ డి సి ప్రతాప్, డి డి జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వన దేవతలను దర్శించుకున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 23** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినటువంటి శ్రీ సమ్మక్క - సారలమ్మ లను దర్శించుకున్న... తర్వాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వన దేవతల ధైర్య సాహసాల గురించి మాట్లాడుతూ

కాకతీయులు, ఆదివాసీల పైన చేసిన దౌర్జన్యాలను, అణిచివేతలకు, ఆదివాసీలు అడవిలో బ్రతుకుతున్నటువంటి జీవన విధానాలను వారి యొక్క స్వేచ్ఛను హరిస్తూ, శిస్తు, పన్నుల ద్వారా బెదిరించి దౌర్జన్యాలకు పాల్పడిన కాకతీయుల పై దండెత్తి, మేడారం కేంద్రంగా,నగారా మోగించి భీకర యుద్ధ భూమిలో, అలుపెరుగని పోరాటం చేసి, జాతి కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం, తృణప్రాయంగా కుటుంబమే సజీవ నరమేధంలో భాగస్వాములై, వనజాతి ప్రజల కోసం, వారి యొక్క సామంత రాజ్యం కోసం అరణ్యంలో వనదేవతలుగా ఎన్నో ఏండ్ల కానుండి కీర్తింపబడుతూ, దేశంలోనే కాక ఆసియా ఖండంలోనే అతి గొప్పగా కోట్లాదిమంది భక్తులను ఆశీర్వదిస్తున్నారు ఈ తల్లులు.

ఈరోజు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దగ్గరికి వచ్చి దర్శించుకోవడం ఒక గొప్ప తరుణంగా భావిస్తున్నారని అన్న గారు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో,

MSP జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ పుట్ట రవి మాదిగ గుగ్గిళ్ళ పీరయ్య

వేల్పుల సూరన్న మాదిగ

మాదిగ MSP ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ

మీర్రా జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ

MRPS పుల్లూరి కరుణాకర్ మాదిగ

MSF ములుగు జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం

MRPS MSP రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ పాల్గొన్నారు

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టం కల్పించాలి బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 23** అసెంబ్లీలో గిగ్ వర్కర్ల సమస్య పైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఉద్భవించిన గిగ్ ఎకనామిక్ లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల సంక్షేమపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఉబార్ ఓలా జొమోటో వంటి ప్లాట్ ఫారంలా ద్వారా సేవలు అందిస్తున్న యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు ఎండ వాన పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రజల అవసరాలను తీర్చడంలో గిగ్ వర్కర్ల కీలక పాత్ర తోచిస్తున్నారు వీరికి సరియైన ఉద్యోగ భద్రత లేదు ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునే నాధుడు లేక అనేక కుటుంబాలు దీనస్థితిలో నెట్టి వేయబడుతున్నాయి వారికి ఆరోగ్య భీమా పెన్షన్ మరి ఇతర ప్రమాద బీమా వంటి కనీస సామాజిక భద్రత సౌకర్యాలు వీరికి అందడం లేదు గిగ్ వర్కర్లను కేవలం భాగస్వాములు పార్టనర్స్ గానే చూడకుండా వారిని కార్మికులుగా గుర్తించి ప్రత్యేక విధానాలను రూపొందించాలని వారికి వర్తించేలా ప్రధమ భీమా మరియు ఆరోగ్య భీమా పథకాలను ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో ఉన్నగిగ్ వర్కర్లకు అమలు చేయాలని సమాజంలో అంతర్గర్భంగా ఉన్న ఈ అసంఘటిత రంగ కార్మికుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సానుకూల నిర్ణయాలు గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టం కల్పించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# రామప్ప దేవాలయ హుండీల లెక్కింపు కార్యనిర్వణ అధికారి సమక్షంలో లెక్కింపు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేవాలయాలలో ఒకటిగా ఈ దేవాలయానికి నలుమూలల నుంచి భక్తులు విదేశాల నుంచి రామప్ప చెరువు రామప్ప దేవాలయం రామప్ప దేవాలయం రాతిపై చెక్కిన శిల్పాలు కాకతీయుల వీర గాధలు కాకతీయుల పరిపాలనాటి గాథలను తెలియజేస్తాయి (రామప్ప )దేవస్థానం

కాకతీయులచే 13 శతాబ్దంలో నిర్మించబడింది గా శిలాఫలకాలు తెలియజేస్తున్నాయి

రామప్ప దేవాలయాన్ని చూడడానికి విదేశాల నుండి పర్యటకులు పెద్ద సంఖ్యలో సెలవు దినాలలో వచ్చి రామప్ప శిలలను చూసి వాటి గురించి తెలుసుకుంటారు

తేదీ. 23:03:2026సోమవారం రోజున ఉదయం 11:00 లకు సదరు దేవస్థానం మంటపం వద్ద ఉన్న హుండీల లెక్కింపు కార్యక్రమం శ్రీ ని. వెంకటయ్య కార్యనిర్వాహణాధికారి సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 6,89,040:00-నాణెములు1,03, 127:00 మొత్తం 7,92, 128:00 -వచ్చినవి. ఇట్టి కార్యక్రమం లో ఇమ్మడి భాస్కర్ కార్యనిర్వాహణాధికారి,కె. హరీష్ శర్మ,ముఖ్య అర్చక, ఉమ శంకర్ అర్చక మరియు పాలంపేట గ్రామ సర్పంచ్ శ్రీ చల్ల కొండ రాజు గ్రామ కార్యదర్శి రేవతి, రమేష్ గారు =×, పోలీస్ సిబ్బంది, శ్రీ వల్లి సేవ సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో బ్లడ్ డొనేషన్ క్యాంప్









**ఖమ్మం ప్రతినిధి మార్చి 23 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక పొన్నెకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 25ఢ 26న నిర్వహించే శ్రీచైతన్యోత్సవ 2026లో భాగంగా, ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిలో స్వయంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, కలశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ స్వయంగా రక్తదానం చేశారు ఈ రక్తదాన ప్రారంభ కార్యక్రమంలో మెడికల్ కళాశాల సంచాలకులు డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ రక్తదానం ప్రతి మూడు నెలలకు ఒకసారి చేయవచ్చని మీరు ఇచ్చిన రక్తం ఆపదలో ఉన్న వేరొకరి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు ఖమ్మం జిల్లా బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నారని ఈ రక్తం ని అవసరమైన వారికి అందజేస్తున్నామని, ఈరోజు 84 మంది విద్యార్థులు రక్తదానం చేశారని, రక్తదానం చేసిన విద్యార్థులను అధ్యాపకులన యాజమాన్యాన్ని అభినందించారు కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించడం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం,మా విద్యార్థులకి సమాజంపై ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని రక్తదానం చేసిన విద్యార్థులని నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ వి సుదర్శన్ ఏవో వైశాలి ట్రేనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, ఎన్ స్ స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ కుమార్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యలు సురేష్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన మక్త జగన్మోహన్ రెడ్డి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి23(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**ఆందోల్ మండలం నేరడిగుంట, గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఆశీస్సులతో మంజూరు అయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పనులను మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, స్వయంగా పరిశీలించారు, ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తీరని కలగా మిగిలిన కోరిక,మంత్రి నెరవేర్చడంతో గ్రామ ప్రజల ఆకాంక్ష నెరవేరబోతుందని చేర్మన్ విలేకరులతో అన్నారు. సుమారుగా రెండు కోట్ల యాభై లక్షలతో,ఈ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని,సంతోషం వ్యక్తం చేశారు, గ్రామంలో ఇంకా మౌలిక సదుపాయాల కల్పన కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు, త్వరలో గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు, ఇదొక్కటే కాకుండా కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.మార్కెట్ కమిటీ చేర్మన్ వెంట మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప, పట్లోళ్ల రాజు పటేల్,దోడ్డోళ్ల కిష్టయ్య,గున్నాల నాగప్ప,వారాది శంకరప్ప,సిద్దారెడ్డి,గొల్ల నాగేందర్,బేగరి మని,శంకరయ్య, వరప్రసాద్,రిపోర్టర్ మన్నే నాగేష్,పెద్దగొల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## యాత్రా యోచనలో జీవన్ రెడ్డి

వైఎస్ జగన్ తనకు కాంగ్రెస్లో అన్యాయం జరిగిందనే సెంటిమెంట్తో ఎలాగైతే ప్రజల్లోకి వెళ్లారో, ఇప్పుడు జీవన్ రెడ్డి కూడా అదే బాట పట్టారు. మార్చి 25న అధికారికంగా కాంగ్రెస్కు రాజీనామా చేసిన తర్వాత, గ్రామ గ్రామాన తిరుగుతూ తన ఆవేదనను ప్రజలకు వివరించి, సానుభూతిని కూడగట్టాలని ప్లాన్ చేస్తున్నారు. జీవన్ రెడ్డి ఇప్పటికే తన తదుపరి రాజకీయ అడుగులపై ఒక స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రాథమిక చర్చలు పూర్తి చేశారు. కాంగ్రెస్ అధిష్టానం తనను విస్మరించిందనే పాయింట్ను బలంగా వాడుకుంటూ, ఈ రెండు పార్టీలలో ఏదో ఒక దానిలో చేరడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని చూస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా, ఆయన ఏ జెండా పడతారనేది జగిత్యాల నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

